E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ  డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను
ప్రజా గొంతుక
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.
సంప్రదించండి 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 110 (కాంప్లిమెంటరీ కాపీ) 24-2-2024 పేజీలు : 12

Digital Edition



## లాస్య నందిత భౌతికకాయానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి

సికింద్రాబాద్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళు లర్పించారు. సికింద్రాబాద్ కారా?నాలోని ఆమె నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తదితరులు ఉన్నారు. వివరాలు 2లో



## లాస్య నందిత భౌతిక కాయానికి నివాళి అర్పించిన కేసీఆర్

రోడ్డు ప్రమాదంలో దుర్మర ణంపాలైన నందితకారా?నాలోని నందిత నివాసానికి వెళ్లిన కేసీఆర్‌నందిత కుటుంబ సభ్యులకు పరామర్శరోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆమె భౌతికకాయానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళి అర్పించారు. హైదరాబాద్ కారా?నాలోని నందిత నివాసానికి వెళ్లిన కేసీఆర్... ఆమె భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. వివరాలు 2లో



ములుగు(మేడారం): మేడారం మహాజాతర పై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి ) ప్రశ్నించారు. మంత్రి సీతక్క కృషితో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర పండుగగా మేడారం జాతరను ప్రకటించారని గుర్తుచేశారు. కుంభమేళాను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించినప్పుడు.. సమ్మక్క- సారలమ్మ జాతరను గుర్తిస్తే తప్పేంటీ అని నిలదీశారు. దక్షిణాది కుంభమేళాకు ప్రాముఖ్యం ఇచ్చినప్పుడు.. మేడారం జాతరను కేంద్రం ఎందుకు విస్మరిస్తుందని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా జాతరకు రావాలని కోరారు.

## తెలంగాణ రైతులకు త్వరలోనే శుభవార్త: సీఎం రేవంత్




మేడారం: సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతరలో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కీలకమైన ప్రకటనలు చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500కే గ్యాస్ సిలెండర్, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభించనున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. 2లో



### పశ్చిమబెంగాల్‌లో
## మోదీ రెండ్రోజుల పర్యటన

న్యూఢిల్లీ: ఏప్రిల్-మేలో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండ్రోజుల పాటు పశ్చిమబెంగాల్ లో పర్యటించనున్నారు. మార్చి 1,2 తేదీల్లో ఆయన బెంగాల్‌లోని రెండు కీలక లోక్‌సభ నియోజకవర్గాల్లో పర్యటిస్తారని పార్టీ వర్గాల సమాచారం. ఆరాంబాగ్, కష్ణనగర్‌లో ప్రధాని పర్యటిస్తారని చెబుతున్నారు. 2019లో ఈ రెండు స్థానాల్లో బీజేపీ, టీఎంసీ మధ్య హెూరాహెూరీ పోరు సాగింది. సందేశ్‌ఖాలి ఘటనతో బెంగాల్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో బెంగాల్‌లో మోదీ పర్యటించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.



## బీజేపీతో సీట్ల షేరింగ్‌లో ఎలాంటి సమస్య లేదు: కుమారస్వామి

బీజేపీతో సీట్ల షేరింగ్‌లో ఎలాంటి సమస్య లేదు: కుమారస్వామి

బెంగళూరు: కర్ణాటక నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సీట్ల షేరింగ్ విషయంలో బీజేపీ తో ఎలాంటి సమస్యలు లేవని జేడీఎస్ (%జీణూ%) నేత, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి (%ఎణ ఖబఝుతీఘంఝుఎఎ%) తెలిపారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాను తాను, తన కుమారుడు నిఖిల్ న్యూఢిల్లీలో కలిసామని, సీట్ల షేరింగ్‌పై చర్చలు జరిపామని చెప్పారు. వివరాలు 2లో

# ప్రపంచానికి అయిదేళ్లలో అభివృద్ధికి భారత్ నమూనా : ప్రధాని

వారణాసి: వచ్చే ఐదేళ్లలో అభివృద్ధికి నమూనాగా భారత్ మారుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇదే 'మోదీ గ్యారంటీ' అని అభివర్ణించారు. వారణాసి పార్లమెంటు నియోజకవర్గ పర్యటనలో భాగంగా బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగించారు. అనంతరం నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఇప్పుడు వారసత్వం, అభివృద్ధికి నమూనాగా కనిపిస్తోంది. సంస్కృతి, సంప్రదాయాల చుట్టూ ఆధునికత ఎలా అభివృద్ధి చెందిందో యావత్ ప్రపంచం చూస్తోంది. వచ్చే ఐదేళ్లలో అభివృద్ధికి చిహ్నంగా భారత్ మారుతుంది. ఇదే మోదీ గ్యారంటీ' అని ప్రధాని పేర్కొన్నారు. బనారస్ విద్యార్థులను చూస్తుంటే గర్వంగా ఉందన్న ఆయన.. అమృత్ కాల్ వేళ వారు దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్తారనే విశ్వాసం కలుగుతోందన్నారు. కాశీకి ఇంతకుముందున్న సామర్థ్యం, రూపం నేడు మళ్లీ ఆవిష్కృతమవుతోందన్నారు. ఈ పర్యటనలో భాగంగా వారణాసి పార్లమెంట్ నియోజకవర్గంలో రూ.13వేల కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, శంకుస్థాపనల్లో పాల్గొన్నారు.

విపక్ష కూటమిపై ఫైర్..

సంత్ రవిదాస్ 647 జయంతి సందర్భంగా వారణాసిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మోదీ.. విపక్ష



కూటమి 'ఇండియా'పై విరుచుకుపడ్డారు. అందులోని భాగస్వామ్యపక్షాలు కులతత్వం పేరిట ప్రజలను దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. వారి కుటుంబాల శ్రేయస్సు కోసమే ప్రయత్నిస్తుంటారని, దళితులు, గిరిజనుల సంక్షేమం కోసం ఆలోచించరని విపక్ష పార్టీలపై విమర్శలు గుప్పించారు.



## మేడారంకు గవర్నర్ తమిళిసై.. నిలువెత్తు బంగారం సమర్పణ..

మేడారం సమక్క - సారమ్మ మహా జాతర వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే పెద్దసంఖ్యలో భక్తులు మేడారంకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, కేంద్ర మంత్రి అర్జున్ ముండా మేడారం చేరుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్, కేంద్రమంత్రి నిలువెత్తు బంగారం సమర్పించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. వివరాలు 2లో

## బీజేపీతో సీట్ల షేరింగ్‌లో ఎలాంటి సమస్య లేదు: కుమారస్వామి

**బీజేపీతో సీట్ల షేరింగ్‌లో ఎలాంటి సమస్య లేదు: కుమారస్వామి**

బెంగళూరు: కర్ణాటక నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సీట్ల షేరింగ్ విషయంలో బీజేపీతో ఎలాంటి సమస్యలు లేవని జేడీఎస్ (%జీణూ%) నేత, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి (%ఎణ ఖబఝితీఖంఝుఎఎ%) తెలిపారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాను తాను, తన కుమారుడు నిఖిల్ న్యూఢిల్లీలో కలిసామని, సీట్ల షేరింగ్‌పై చర్చలు జరిపామని చెప్పారు.

**ఛానల్ ఫాలో అవ్వండి**

"బీజేపీతో పొత్తుపై ఎలాంటి సమస్యలు లేవు. సీట్ల షేరింగ్ విషయంలోనూ లేవు. రాష్ట్రంలోని మొత్తం 28 సీట్లను గెలుచుకోవాలన్నదే మా కూటమి లక్ష్యం" అని శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ కుమారస్వామి చెప్పారు. తన సమీప బంధువు, ప్రముఖ కార్డియాక్ సర్జన్ మంజునాథ్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంపై అడిగినప్పుడు, మంజునాథ్‌పై అందరికీ మంచి అభిప్రాయం ఉందని, ఆయన సర్జన్‌గా రాష్ట్ర ప్రజలకు, వైద్యరంగానికి సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఆ కారణంగానే ఆయనను రాజకీయాల్లోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారని, దానిపై తామింకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేష్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న బెంగళూరు రూరల్ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా మంజూనాథ్‌ను నిలబెడతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి.

**సిద్ధరామయ్యపై మండిపాటు**

రాష్ట్రానికి నిధులను డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై లేజిస్లేటివ్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన ప్రసంగాన్ని కుమారస్వామి తప్పుపట్టారు. కర్ణాటక రాష్ట్రాన్ని అడుక్కుతినే రాష్ట్రంగా చేయాలని



సిద్ధరామయ్య అనుకుంటున్నారా అని ప్రశ్నంచారు. కర్ణాటక సంపన్న రాష్ట్రమని, సొంతంగా టాక్స్ రెవెన్యూ ఉందని, దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తోందని అన్నారు. రాష్ట్రానికి ఎలాంటి నిధుల కొరత లేదన్నారు. అయితే రాష్ట్రాన్ని లూటీ చేయాలని అధికార పక్షం భావిస్తున్నందు వల్లే ఖజానా ఖాళీ అవుతోందని ఆరోపించారు. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఘర్షణ వైఖరిని అవలంభిస్తోందని తప్పుపట్టారు. వైద్యులు తనను విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతోనే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్నట్టు ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

## పశ్చిమబెంగాల్‌లో మోదీ రెండ్రోజుల పర్యటన

న్యూఢిల్లీ: ఏప్రిల్-మేలో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (%చీఝతీవఅఎతీఝ వీశీఎఱ%) రెండ్రోజుల పాటు పశ్చిమబెంగాల్ లో పర్యటించనున్నారు. మార్చి 1,2 తేదీల్లో ఆయన బెంగాల్‌లోని రెండు కీలక లోక్‌సభ నియోజకవర్గాల్లో పర్యటిస్తారని పార్టీ వర్గాల సమాచారం. ఆరాంబాగ్, కష్ణనగర్‌లో ప్రధాని పర్యటిస్తారని చెబుతున్నారు. 2019లో ఈ రెండు స్థానాల్లో బీజేపీ, టీఎంసీ మధ్య హెూరాహెూరీ పోరు సాగింది. సందేశ్‌ఖాలి ఘటనతో బెంగాల్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో బెంగాల్‌లో మోదీ పర్యటించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

### ఛానల్ ఫాలో అవ్వండి

కాగా, మార్చి 6న మరోసారి బెంగాల్‌లోని బరసాత్‌లో ప్రధాని మోదీ పర్యటిస్తారని తెలుస్తోంది. ఆరోజు జరిగే మహిళా ర్యాలీని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించనున్నట్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ తెలిపారు. సందేశ్‌ఖాలి బాధిత మహిళలతో మోదీ సమావేశమవుతారా అని అడిగినప్పుడు, బాధిత మహిళలు ప్రధానిని కలుసుకోవాలని కోరుకుంటే కచ్చితంగా అందుకు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

## లాస్య నందిత భౌతికకాయానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి



సికింద్రాబాద్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. సికింద్రాబాద్ కారా?నాలోని ఆమె నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తదితరులు ఉన్నారు.

కాగా.. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత (%ాఖంఝ చీఖఅనఱ్ష్ఖు%) మృతి చెందారు. పటాన్‌చెరు సమీపంలో ఓఆర్ఆర్ (%ా==%)పై ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో లాస్య నందిత అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. నందిత మృతితో కుటుంబ సభ్యులు, అభిమానులు, అనుచరులు కన్నీరుమున్నీరవుతున్నారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి లాస్య నందిత ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గతేడాది ఫిబ్రవరిలో ఆమె తండ్రి, ఎమ్మెల్యే సాయన్న (%మీూా ాఖఝఖఅఖ%) మృతి చెందారు. ఇటీవల నల్గొండ సభకు వెళ్లిన సమయంలోనూ నందిత కారుకు ప్రమాదం జరిగింది. అప్పుడు స్వల్ప గాయాలతోనే ఆమె బయటపడ్డారు.

## తెలంగాణ రైతులకు త్వరలోనే శుభవార్త: సీఎం రేవంత్

మేడారం: సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతరలో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కీలకమైన ప్రకటనలు చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500కే గ్యాస్ సిలెండర్, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభించనున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమాలు ప్రారంభానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న చిక్కుముడులను విప్పుతూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం ప్రస్తావించారు. మేడారం మహా జాతర సందర్భంగా శ్రీ సమ్మక్క-సారలమ్మలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలువెత్తు బంగారం (బెల్లం), పసుపు, కుంకుమ,గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు.

**రైతు రుణమాఫీపై..**

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీపై బ్యాంకులతో చర్చిస్తున్నామని, త్వరలోనే రైతులకు మంచి శుభవార్త చెప్పబోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, 6,956 మంది స్టాఫ్ నర్సుల నియామకం, 441 సింగరేణి ఉద్యోగులు, 15 వేల పోలీసు, ఫైర్ డిపార్టుమెంట్ ఉద్యోగాలు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. మార్చి 2వ తేదీన మరో 6 వేలపైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామన్నారు. రెండు లక్షల ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పామో... దానికి తగినట్లు 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, వాటిని ప్రజలకు కనిపించేలా.. కుళ్లుకుంటున్న వారికి వినిపించేలా ఎల్‌బీ స్టేడియంలో నే వేలాది మంది సమక్షంలో వారికి నియామక పత్రాలు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగాలు ఇచ్చినా ఇవ్వలేదంటూ మాఅల్లుళ్లు,తండ్రీకొడుకులు తమ ప్రభుత్వంపై గోబెల్స్‌లా అబద్ధపు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు పది స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.

**ఛానల్ ఫాలో అవ్వండి**

**త్వరలోనే ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌ను నియమిస్తాం**

త్వరలోనే ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌ను నియమిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చి వంద రోజులు కాలేదని, పదేళ్లు ఓపిక పట్టారని, త్వరలోనే జర్నలిస్టుల అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వాన్ని తేవడంతోనే జర్నలిస్టుల పని అయిపోలేదని కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టడానికి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. వాళ్లు ఇద్దరి (బీజేపీ-బీఆర్ఎస్‌ను ఉద్దేశించి) సమన్వయం మీకు తెలుసని, ఉదయం, సాయంత్రం మాట్లాడుకుంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. పది సీట్లు బీజేపీకి, ఏడు సీట్లు కేసీఆర్‌కు మాట్లాడుకొని ఎన్నికలకు రాబోతున్నారని, ఆ చీకటి ఒప్పందాన్ని మీడియా మిత్రులు తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

**సమ్మక్క-సారలమ్మల స్ఫూర్తితో....**

సమ్మక్క-సారలమ్మ ఆశీర్వాదంతోనే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మంచి వర్షాలు పడి పాడిపంటలతో ప్రజలు విలసిల్లాలని, తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని సమ్మక్క సారలమ్మను వేడుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంతో, ఈ ప్రాంత శాసనసభ్యురాలు, మంత్రి సీతక్కతో తనకున్న వ్యక్తిగత అనుబంధం.. రాజకీయంగా తామిద్దరం కలిసి చేసిన ప్రయాణం అందరికీ తెలుసని ముఖ్యమంత్రి అన్నారు. తాము ఏ ముఖ్య కార్యక్రమం తీసుకున్నాఇక్కడ సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులు తీసుకొనే మొదలుపెట్టామన్నారు.

**మేడారం జారత సందర్శనకు ప్రధాని మోదీ రావాలి...**

దక్షణ కుంభమేళాలాంటి ఈ జాతరకు కోటిన్నర మంది భక్తులు వస్తున్నా కేంద్ర ప్రభుత్వం దీనిని జాతీయ పండగగా గుర్తించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మేడారం జాతరను జాతీయ పండగగా గుర్తించాలని తాము ఎన్ని సార్లు కోరినా అలా కుదరదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర భారతం, దక్షణ భారతం అనే వివక్ష చూపడం సరికాదని ముఖ్యమంత్రి హితవు పలికారు. దక్షణ భారతమనే కాదు ప్రపంచంలోనే సమ్మక్క-సారలమ్మ జాతరకు ఒక గుర్తింపు ఉందని, వారి వీరోచిత పోరాటానికి చరిత్ర పుటల్లో స్థానం ఉన్నందున కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయొద్దని, ప్రధానమంత్రి వచ్చి సందర్శించుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గతేడాది ఫిబ్రవరి ఆరో తేదీన మేం ప్రారంభించిన యాత్ర విజయవంతమై ఈ రోజు అధికారంలోకి వచ్చి అధికారికంగా జాతరను నిర్వహించామన్నారు.

## లాస్య నందిత అంతిమయాత్రలో పాడె మోసిన హరీశ్ రావు



రోడ్డు ప్రమాదంలో
కన్నుమూసిన ఎమ్మెల్యే లాస్య నందిత
గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం పూర్తి
కారా?నాలోని నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర
ఈస్ట్ మారేడ్ పల్లి శ్మశాన వాటికలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

రోడ్డు ప్రమాదంలో మరణించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత అంతిమ యాత్ర ప్రారంభమైంది. గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం ఆమె భౌతిక కాయాన్ని కారా?నాలోని నివాసానికి తరలించారు. ఈస్ట్ మారేడ్ పల్లిలోని శ్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

కాగా, లాస్య నందిత అంతిమయాత్రలో బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కౌశిక్ రెడ్డి బాధాతప్త హృదయాలతో పాల్గొన్నారు. తమ పార్టీ సహచరురాలి పాడె మోశారు. దీనికి సంబంధించిన వీడియోను బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో పంచుకుంది. కాగా, లాస్య నందిత అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నారు.

# మేడారం మహాజాతరపై కేంద్రానికి ఎందుకింత వివక్ష

ములుగు(మేడారం): మేడారం మహాజాతర పై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి (%జవీ =వఝుత్ష్ఠ =వఎఎఎ%) ప్రశ్నించారు. మంత్రి సీతక్క కృషితో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర పండుగగా మేడారం జాతరను ప్రకటించారని గుర్తుచేశారు. కుంభమేళాను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించినప్పుడు.. సమ్మక్క- సారలమ్మ జాతరను గుర్తిస్తే తప్పేంటీ అని నిలదీశారు. దక్షిణాది కుంభమేళాకు ప్రాముఖ్యం ఇచ్చినప్పుడు.. మేడారం జాతరను కేంద్రం ఎందుకు విస్మరిస్తుందని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమత్రి అమిత్ షా జాతరకు రావాలని కోరారు. మేడారం జాతరలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సీఎంకు అతిథి మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... సమ్మక్కను దర్శనం చేసుకోకపోవడం వల్లే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూల్యం చెల్లించుకున్నారని.. బీజేపీకి కూడా అదేగతి పడుతుందని హెచ్చరించారు. అయోధ్యలో రాముడిని మాత్రమే కాదని.. మేడారం సమ్మక్క - సారక్కల దర్శనానికి రావాలని కోరారు. బీజేపీ - బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలను త్వరలో బయట పెడతామని వార్నింగ్ ఇచ్చారు. ఏడు సీట్లు బీఆర్ఎస్‌కు.. పది సీట్లు బీజేపీకు అని రెండు పార్టీల్లోని అగ్ర నేతలు చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారని అన్నారు. త్వరలోనే వారి చీకటి ఒప్పందాలు బయట పెడతామని హెచ్చరించారు.



**27న మరో 2 గ్యారంటీలు**

ఈనెల 27వ తేదీన మరో రెండు గ్యారంటీలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ ప్రకటించారు. ఉచిత గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. సమ్మక్క - సారలమ్మ ఆశీర్వాదంతోనే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. గత ఏడాది ఫిబ్రవరి 6వ తేదీన ఇక్కడి నుంచే 'హాత్ సే హాత్' జోడోయాత్ర ప్రారంభించినట్లు గుర్తుచేశారు. తమకు పదవులు వచ్చాయంటే అది అమ్మల దీవెనతోనేనని.. అందుకే జాతరకు 110కోట్ల రూపాయలు కేటాయించామని వివరించారు. జాతరకు 18 కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వచ్చారని తెలిపారు. సమ్మక్క - సారలమ్మలను నమ్ముకున్న జనం కోసం వారు అప్పటి పాలకులతో కొట్లాడి అమరులయ్యారని అన్నారు. తాము కూడా అమ్మవార్లనే స్ఫూర్తిగా తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తమ ఎజెండాతో ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## మేడారంకు గవర్నర్ తమిళిసై.. నిలువెత్తు బంగారం సమర్పణ..

మేడారం సమక్క - సారమ్మ మహా జాతర వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే పెద్దసంఖ్యలో భక్తులు మేడారంకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, కేంద్ర మంత్రి అర్జున్ ముండా మేడారం చేరుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్, కేంద్రమంత్రి నిలువెత్తు బంగారం సమర్పించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.

మేడారం, ఫిబ్రవరి 23: మేడారం సమక్క - సారమ్మ మహా జాతర (%వీవఝుతీఝఎ జీఝతీఝ%) వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే పెద్దసంఖ్యలో భక్తులు మేడారంకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ (%+శీజవతీఅశీతీ ఖఎఱశ్రీఅయిఖఱ ాశీబఅఝుతీ ాఖయిఖఅ%), కేంద్ర మంత్రి అర్జున్ ముండా (%ఖఅఱశీఅ వీఱఅఱర్‌వతీ ాూతీయబఅ వీబఅఝు%) మేడారం చేరుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్, కేంద్రమంత్రి నిలువెత్తు బంగారం సమర్పించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తమిళిసై, అర్జున్ ముండా వనదేవతలను దర్శించుకున్నారు.

**ఇది గొప్ప జాతర: గవర్నర్**

దర్శనానంతరం గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను కోరానని తెలిపారు. ఇది గొప్ప జాతర అని కొనియాడారు. లక్షల కొద్దీ ప్రజలు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారని తెలిపారు. "నేను గవర్నర్‌గా మూడోసారి మేడారం జాతరకు రావడం నా అదృష్టం" అని గవర్నర్ తమిళిసై హర్షం వ్యక్తం చేశారు.

**ఆనందంగా ఉంది: అర్జున్ ముండా**

ఇది దేశంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర అని కేంద్రమంత్రి అర్జున్ ముండా అన్నారు. పలు రాష్ట్రాల నుంచి భక్తులు, ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారన్నారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్రమంత్రి అన్నారు.

**వైభవంగా....**

కాగా.. సమ్మక్క-సారలమ్మల నామస్మరణతో మేడారం మహా జాతర ప్రాంగణం మార్మోగుతోంది. అమ్మవార్లకు పసుపు, కుంకుమ, ఎత్తు బంగారాలను భక్తులు సమర్పిస్తున్నారు. ఇప్పటికే గద్దెలపైకి సమక్క సారలమ్మలు చేరుకోవడంతో అమ్మవార్లను దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈనెల 21 నుంచి జాతర ప్రారంభమవగా.. నాలుగు రోజుల పాటు వనదేవతల జాతర జరుగనుంది. తిరిగి అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగియనుంది.

## లాస్య నందిత భౌతిక కాయానికి నివాళి అర్పించిన కేసీఆర్

**రోడ్డు ప్రమాదంలో దుర్మరణంపాలైన నందిత**

**కారా?నాలోని నందిత నివాసానికి వెళ్లిన కేసీఆర్**

**నందిత కుటుంబ సభ్యులకు పరామర్శ**

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆమె భౌతికకాయానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళి అర్పించారు. హైదరాబాద్ కారా?నాలోని నందిత నివాసానికి వెళ్లిన కేసీఆర్... ఆమె భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం నందిత తల్లి, మాజీ ఎమ్మెల్యే సాయన్న భార్య, ఇతర కుటుంబ సభ్యులను కేసీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్ వెంట హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

అంతకు ముందు ట్విట్టర్ వేదికగా కేసీఆర్ స్పందిస్తూ... రోడ్డు ప్రమాదంలో నందిత మరణించడం ఎంతో బాధాకరమని చెప్పారు. పిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలుపొందిన లాస్య ప్రజల మన్ననలు పొందారని అన్నారు. కష్టకాలంలో వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

## -రూరల్ ఎస్ఐ బి లక్ష్మీ భార్గవి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు
మధిర మండలంలోని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మధిర రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు స్వీకరించిన బి లక్ష్మీ భార్గవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ కు మండల ప్రజలు సహకరించాలని ఆమె తెలిపారు. బాధితులు ఏ అవసరం వచ్చినా నేరుగా సంప్రదించాలని పైరవీకారులను వెంట తీసుకురావద్దని ఆమె సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని గంజాయి, పేకాట తదితర తదితర మాదకద్రవ్యాల విక్రయాలపై దృష్టి సారిస్తామని అదేవిధంగా చోటామోటా నాయకులు సెటిల్మెంట్లకు పాల్పడిన సహించమని లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణకు కృషి చేస్తానని ఆమె అన్నారు. అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుందని అక్రమ మట్టి తవ్వకాలు విచ్చలవిడిగా తరలిస్తున్నారని అటువంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు. యువత చెడు వ్యసనాలకు లోనై గంజాయి సేవిస్తున్నారని సమాచారం కూడా ఉందని వాటన్నింటినీ అరికట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. రూరల్ పరిధిలో రాత్రి పగలు తేడా లేకుండా బెల్టు దుకాణాల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని జనావాసాల మధ్య ఉన్న బెల్టు దుకాణాలను తొలగించేల చర్యలు చేపడతామని తెలిపారు. ముఖ్యంగా యువతరం చెడు వ్యసనాలను విడనాడాలని ఫ్రెండ్లీ పోలీస్ కి సహకరించాలని యువతరం తలుచుకుంటే దేన్నైనా సరే మార్చగలిగే



సత్తా కేవలం యువతరానికే ఉందని మండలానికి మంచి పేరు తెచ్చే విధంగా యువతరం ముందడుగు వేయాలని ఆమె సూచించారు.

## మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీసీ రోడ్లకు శంకుస్థాపన





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు
మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషి తో మంజూరైన నిధులతో. సిరిపురం సైదెల్లిపురం గ్రామాలల్లో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్లకు శంకుస్థాపన చేయటం జరిగింది. కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంపా వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు నిడమానూరు వంశీ కృష్ణ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య సైదెల్లిపురం గ్రామ మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు కోటా దేవిడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వనమా పిచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, చీదిరాల వెంకటేశ్వరరావు మరియు కంభంపాటి సునందరావు, కంటిపూడి పున్నయ్య, మన్నేపల్లి గురునాథం, మన్నేపల్లి వెంకన్న , నండ్రు విజయరావు, కనకపుడి బార్ వెంకటేశ్వర్లు, రాయపూడి ప్రసాద్, నల్లమల్ల శ్రీను, గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి రోడ్ల పనులను ప్రారంభించారు.

## ఎమ్మెల్యే లాస్యనందిత మృతి బాధాకరం:మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. -

ప్రజా గొంతుక//ప్రతినిధి// మహేశ్వరం// ఫిబ్రవరి 23



– కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత అకాల మరణం పట్ల మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్నికై మంచి రాజకీయ భవిష్యత్తు ఉండి, తన తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న ఆశయాలను ముందుకు తీసుకుపోతూ అందరి మన్ననలు పొందుతున్న లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. సంవత్సరం క్రితం తండ్రి సాయన్న మరణం, ఇప్పుడు కూతురు నందిత అకాల మృత్యువుకు లోనుకావడం విచారకరమని తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కల్లుగీత కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన సమ్మె గౌడ్



ప్రజా గొంతుక కేసముద్రం ఫిబ్రవరి/ 23
కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో గుణగంటి నర్సయ్య భార్య గుణగంటి మల్లమ్మ ఇటీవల గుండెపోటుతో మరణించాగా విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అక్కడికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులైన కుమారుడు వెంకన్న కోడలు సుజాత, కూతురు సైదమ్మ అల్లుడు వెంకన్న లను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక మాజీ సర్పంచ్ జల్లే సైదమ్మ రవీందర్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల నరసయ్య లు మాట్లాడుతూ అన్నా ఇలా ఆపద ఉందని తెలియజేస్తే చాలు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ పేదల పక్షాన నిలుస్తూ వారి కష్టాలలో భాగస్వాములై నిరుపేదలకు సహాయం అందజేస్తున్న ఘనత సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి ఉందని అన్నారు. అడగకుండానే సమ్మిగౌడ్ సేవలు నిరుపేద కుటుంబాలకు ఎన్నో విధాలుగా అందుతున్నాయని వారన్నారు.సమ్మన్న అనే వాడు నాయకుడు కాదని సమాజానికి ఒక మంచి సేవకుడిలా ఉంటున్నాడని ఈ విషయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అలాంటి మంచి మనిషికి అందరి అండదండలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని అని వారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి అధ్యక్షులు సామల నర్సయ్య,చాగంటి రాములు,చీకటి ప్రశాంత్, పుట్ట ప్రభాకర్ గౌడ్, బూర సురేష్ గౌడ్, శీలం మహేష్,దేవేందర్, రాజేందర్,సుమన్,రాజ్ కుమార్,వంశీ,మహేందర్,అశోక్,సన్నీ,శ్రీను, సంతోష్,సతీష్, కొండేటి కళాధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక గద్వాల టౌన్:
తెల్లవారుజామున హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ దివంగత మాజీ ఎమ్మెల్యే గడ్డం సాయన్న కూతురు కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆత్మకి శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలు




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్:
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో బుధవారం 21/2/2025 నుండి శనివారం 24/2/2024 వరకు శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం మరియు బ్రహ్మోత్సవములు పీపల్ గ్రామంలో అత్యంత వైభవంగా జరుపబడును.బ్రహ్మోత్సవంలో బాగంగా శుక్రవారం రోజున 23/2/2024 ఉదయం ఆరు గంటలకు ప్రాబొదక ఆరాధన,హెూమం,చిన్న శేషవాహనం ,హారతి , తీర్థగోష్ఠి,మధ్యానం 12 గంటలకు సత్యనారాయణ వ్రతం ,సాయంత్రం అన్నదాన కార్యక్రమం ,8 గంటలకు పొన్న సేవ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు. అదేవిధంగా 24/2/2024 శనివారం రోజున తెల్లవారుజామున 4 గంటలకు నిత్య ఆరాధన ,హెూమం,5 గంటలకు శ్రీ స్వామివారి రథోత్సవం అనంతరం పుష్ప యాగం,మహా పూర్ణాహుతి,చక్ర స్నానం శాతుమరై తీర్థ గోష్ఠి మొదలగు కార్యక్రమాలు నిర్వహించబడునని దేవాలయ కమిటీ వారు తెలియజేసారు.అన్న సంతర్పణ దాతలు శ్రీ రంగనాథ స్వామి అయ్యప్ప సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వారు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## టీఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో ఉచిత ఫెర్టిలిటీ శిబిరం ప్రారంభం. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి




కార్యక్రమంలో ఉచిత స్కాన్ ,ఉచిత పరీక్షలు ,మందులు ఇవ్వడం జరుగుతుంది టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు యం.లక్ష్మీనివాస్

ప్రజా గొంతుక : రంగారెడ్డి జిల్లా బ్యూరో ఆర్ ఆర్ గౌడ్
ఆమనగల్ పట్టణంలో వీరబ్రహ్మేంద్రస్వామి ప్రజా వైద్యాలయం లో నిర్వహించిన ఉచిత ఫెర్టిలిటీ శిబిరాన్ని ప్రారంభించిన డా.పంతంగి జ్యోతిష్మతి శర్మ, టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు యం.లక్ష్మీనివాస్, డాక్టర్ నాయనాచారి కలసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఈ కార్యక్రమంలో ఉచిత స్కాన్ ,ఉచిత పరీక్షలు ,మందులు ఇవ్వడంతో పాటు ప్రతి స్త్రీ తల్లి కావాలనుకున్నప్పటికీ దురదృష్ట వశాత్తూ తల్లి కాలినప్పుడు సమాజం వికక్షణం ఎదుర్కొంటూ కృంగి పోనవసరం లేదు ప్రస్తుతం సైన్స్ సాధించిన అపూర్వమైన ప్రగతితో అలాంటి దంపతుల నుండి అండాన్ని వీర్యాన్ని సేకరించి ల్యాబ్లో ఫలదీకరణ చేసి టెస్టు పద్ధతి ద్వారా పిల్లలను పుట్టించడానికి అవసరమైన అన్ని సదుపాయాలు అందరికీ అందుబాటులో మన రాఘవేంద్ర ఫెర్టిలిటీ సెంటర్లో ఉన్నాయి ,ఐ యు వి ఫ్, ఐవిఫ్ చికిత్స విధానంలో అపారమైన అనుభవం కలిగిన డాక్టర్. పి జ్యోతిష్మతి శర్మ గారి నడుస్తున్న శ్రీ రాఘవేంద్ర ఫెర్టిలిటీ సెంటర్లో ఇప్పటికే చాలామంది దంపతులు వైద్యం చేయించుకొని మాతృత్వాన్ని పొంది ఉన్నారు కావున సంతాన లేనివారు బాధపడుతున్న దంపతులు తప్పకుండా శ్రీ రాఘవేంద్ర ఫెర్టిలిటీ సెంటర్ కి వచ్చి తల్లిదండ్రులు కావాలనుకునే కలను నెరవేర్చుకోగలరని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశ్వేశ్వర్ ,డాక్టర్ లోకేశ్వర్, టీఎస్ఎస్ఓ అమంగల్ కమిటీ సభ్యులు సుదర్శన్,లక్ష్మణ్, టీఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల వంశీ,లోకేష్ మరియు యువకులు, నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చెరువు మట్టి అక్రమ రవాణా ..



ప్రజా గొంతుకు న్యూస్ గుర్రంపోడు...
మండలంలోని కొప్పోలు గ్రామంలో గల తాటి చెరువులో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తుండడంతో గ్రామస్తులు శుక్రవారం తాసిల్దార్ కు ఫిర్యాదు చేయడంతో తక్షణమే స్పందించి మండల రెవెన్యూ అధికారి మురళీకృష్ణ చెరువు వద్దకు వెళ్లగా తక్షణమే మట్టి కొట్టి కార్యక్రమం ఆపాలని వారికి సూచించారు వెంటనే అక్కడ నుండి ప్రోక్లైన్ ట్రాక్టర్లను పంపించేశారు అనుమతులు లేకుండా మట్టిని తగిలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు గత నెలలో ఇదే చెరువులో ఇటుక బట్టీలకు అక్రమంగా మట్టిని తరలించారు ఇప్పటికైనా అధికారులు మట్టి కొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మంచిర్యాల జిల్లాలో ప్రవేశించిన విజయసంకల్పయాత్ర

-ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ప్రజా గొంతుక :మంచిర్యాల శుక్రవారం.బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ సంకల్పయాత్రలో ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొని.అదిలాబాద్, పెద్దపల్లి, నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు కొమురం భీం జిల్లాలో ముగించుకుని మంచిర్యాల జిల్లా.తాండూర్ మండలం లో ప్రవేశించినది వారికి మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షు డు రఘునాథ్ పుష్పగుచ్చాలిచ్చి.ఘన స్వాగతం పలికినారు ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే రామ రావు పటేల్ మాజీ ఎమ్మెల్యేలు బుడిగె శోభ శ్రీదేవి బెల్లంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ఎమ్మాజి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## గోపాల్ రెడ్డి ని పరామర్శించిన బలరాం...



ప్రజా గొంతుకు న్యూస్ గుర్రంపోడు....

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అనారోగ్యానికి గురయ్యాడు సమాచారం తెలుసుకున్న ముదిరాజ్ మహాసభ జిల్లా అధికార ప్రతినిధి బైరు బలరాం హైదరాబాద్ వెళ్లి గోపాల్ రెడ్డిని పరామర్శించారు

## విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థుల సన్నాహక స్పెషల్ ఆఫీసర్, గద్వాల మండల విద్యాధికారి జి. సురేష్ విద్యార్థులకు చెప్పారు. శుక్రవారం నాడు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జి హెచ్ ఎస్ ఎంబి మొహల్లా ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించారు. త్వరలో పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ రాయబోతున్న పదవ తరగతి విద్యార్థుల ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం కొద్ది రోజుల్లో పరీక్షలు రాబోతున్నాయని ఈ పరీక్షలకు విద్యార్థులు పూర్తిగా సంసిద్ధంగా తయారై ఉండాలన్నారు. చదువు పట్ల శ్రద్ధ పెట్టి ప్రణాళికబద్ధంగా చదవాలని కోరారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావడంతో పాటు స్పెషల్ క్లాసులకు హాజరు కావాలన్నారు. ఆయా విషయాల వారీగా ఇంటర్నల్ పరీక్షలకు హాజరై ప్రధాన పరీక్షలకు పూర్తి సంసిద్ధంగా ఉండాలన్నారు. ఆయా విషయాలవారీగా వస్తున్న సందేహాలను తమ తమ ఉపాధ్యాయుల ద్వారా వాటిని నివృత్తి చేసుకోవాలన్నారు. కేవలం ఈ పరీక్షలు కొద్ది రోజుల్లోనే ప్రారంభం కాబోతున్నాయని కనుక పూర్తిగా ఇతర వాటికి దూరంగా ఉంటూ చదువు పట్ల పూర్తి శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులందరూ శ్రద్ధతో, క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, విద్యాశాఖకు, మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు. ప్రతి విద్యార్థి పూర్తి సంసిద్ధత తో పరీక్ష హాల్లోకి వెళ్లి ఎలాంటి అయోమయానికి, గందరగోళానికి గురికాకుండా ఇచ్చిన ప్రశ్నాపత్రాల్లోని అంశాలకు ప్రశాంత వాతావరణంలో సరైన జవాబులు రాయాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఆయా పరీక్షల నిర్దేశిత సమయంలో పరీక్షను పూర్తి చేయాలని ఆయన తెలిపారు.ఇంకా విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.స్పెషల్ ఆఫీసర్, గద్వాల మండల విద్యాధికారి జి. సురేష్ వెంట గద్వాల మండల వనరుల కేంద్రం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఏ. శ్రీనివాసులు ఉన్నారు. పదవ తరగతి విద్యార్థుల ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో డాక్టర్ జి వీరభద్రం చే వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం

ప్రజా గొంతుక ఫిబ్రవరి 23 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గద్దం వెంకటేష్

ములకలపల్లి లో స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో శుక్రవారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వచ కిన్నెరసాని అధ్యక్షులు లయన్ కేదారేశ్వర రావు ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ జి వీరభద్రం పీహెచ్ డి చే కళాశాల విద్యార్థులకు ముఖ్యంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి వీరభద్రం మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన చదువులు కొనసాగించాలని,ఏకాగ్రత పట్టుదల చదువుతున్న పాఠ్యాంశాలు గుర్తు పెట్టుకోవడం పట్టుదల కృషి ఉంటే ఏ విధంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అనేక అంశాలు స్పృశిస్తూ నిజ జీవిత సంఘటనలు ఉదాహరిస్తూ విద్యార్థులను మోటివేట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కేదారేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతూ ఉన్నది.విద్యార్థులు జీవితంలో స్థిరపడిన తర్వాత సమాజ హితం కోరి సమాజం కోసం తమ వంతు సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.అనంతరం వీరభద్రం చేత కిన్నెరసాని లైన్స్ క్లబ్ వారు మరియు కళాశాల యాజమాన్యం మెమొంటోను ప్రధానం చేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.ప్రధానం చేసి ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీమతి జ్యోతి,లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ రేపాక ప్రసాదరావు క్లబ్ సభ్యులు లయన్ పద్ధం నరసింహారావు బుజ్జి,జూనియర్ కాలేజ్ లెక్చరర్ లయన్ చంద్రమౌళి,సీనియర్ పాత్రికేయులు అయితా



శేషగిరిరావు కళాశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు గోడ్ల రాజు,సభ్యులు దాగం శ్రీను ఉపాధ్యాయిని శిరీష మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పామేరు కప్ విజేత కలివేరు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// చర్ల //

చతిస్గడ్ రాష్ట్రం పామేరులో పోలీసువారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ 2.0 ను తెలంగాణ రాష్ట్రానికి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, కలివేరు ఫైనల్లో తలపడగా కలివేరు విజయం సాధించి విన్నర్ గా నిలిచింది. పోలీసువారి ఆధ్వర్యంలో పది రోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో మొత్తం 16 జట్లు పాల్గొనగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన కలివేరు జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. విన్నర్, రన్నర్ విజేతలకు పోలీస్ కమాండర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ, కమాండర్, అసిస్టెంట్ కమాండర్ పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు కోరుకుంటున్న ప్రజలు కాంగ్రెస్ వైపు అడుగులు..



ప్రజా సమస్యలపై ఎప్పుడు అందుబాటులోనే ఉంటా..
కొలను హనుమంతు రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్/ :

కుత్బుల్లాపూర్ రంగారెడ్డి జిల్లా/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్...

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ దేవేందర్ నగర్ లో వివిధ పార్టీల నుండి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకి ఆకర్షితులై %ాఖ%.అఫ్జల్, రియాజ్ ఖాన్, మాస్టర్ సాబ్, ముక్తార్ అహ్మద్, మొహ్మద్ జాకీర్ వారి మిత్రబృందంతో 200 మంది ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 125 డివిజన్ దేవేందర్ నగర్ మైనారిటీ టీం ఆధ్వర్యంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జైరిగింది. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన 6 గ్యారంటీలలో ఇప్పటికే 2 గ్యారంటీలు అమలు చేశామని మార్చ్ నెల నుండి 2 గ్యారంటీలు అమలు అవబోతున్నాని తెలియజేసారు. ఈ 6 గ్యారంటీలు ప్రతిఒక్కరికి అందేలా కార్యకర్తలు అందరు పని చేయాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీనీ ప్రధాన మంత్రిని చేసుకునే దిశలో ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా పని చేయాలని కోరారు.

## యువత సొంత ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి



/ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిదిలో షాపింగ్ కాంప్లెక్స్ యందు శ్రీ రంజని ప్లెక్సీ ప్రింటింగ్ షాప్ నీ శుక్రవారం రోజున మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు ప్రారంభోత్సవం చేశారు.ప్లెక్సీ షాప్ యజమానులు పొట్టబత్తినిసురేష్, సూర్యపెళ్ళి సుధాకర్ లను చైర్మన్ వెన్ రెడ్డి రాజు అభినందిస్తూ మాట్లాడుతూ యువకులు పైచదువులు చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా తమ సొంత ఉపాధి మార్గాలను ఎంచుకోనీ తమకింద మరో పది మందికి ఉపాధి చూపిస్తూ చూడాలని అన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ దిన దినా అభివృద్ధి వలన చౌటుప్పల్ లో ఉపాధి మార్గాలు అనేకం ఉన్నాయని అన్నారు.కాబట్టి యువకులు తాము సాంకేతిక పరంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం కౌన్సిలర్లు బాబాషరీఫ్,సుల్తాన్ రాజు,శ్రీధర్ బాబు ,మరియు కాంప్లెక్స్ యజమాని గౌశిక కరుణాకర్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో వేణుమాధవ్



పెద్దవంగర ఫిబ్రవరి 23(ప్రజా గొంతుక )

పెద్దవంగర మండలంలోని వడ్డె కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మరియు నర్సరీని ఎంపీడీవో బి.వేణుమాధవ్ పరిశీలించడం జరిగినది.ప్రతి కుటుంబం వంద రోజులు పూర్తి చేయాలని,ఎండ తీవ్రత తాకకుండా సకాలంలో వచ్చి కొలతల ప్రకారం పని పూర్తి చేసుకొని పోవాలని కూలీలకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.పని ప్రదేశంలో నీడకు షేడ్ నెట్,నీటి సౌకర్యం కల్పించాలని కార్యదర్శికి ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచన ఇవ్వడం జరిగింది.అనంతరం గ్రామ పంచాయతీలో రికార్డ్ లను, రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది.వారితోపాటు టెక్నికల్ అసిస్టెంట్ సూధగాని యాకయ్య,పంచాయతీ కార్యదర్శి మురళి,ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్,మేట్లు కుమ్మరి రామ్మూర్తి,అనిల్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన తంగడపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్:

చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రోజున మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎస్సీ జనరల్ కి కేటాయించడంతో తంగదపల్లి గ్రామానికి చెందిన ఇప్ప వెంకటేష్ అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేతరాజు అచ్చయ్య,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి పందుల రాజేశ్ గౌడ్,మాజీ గ్రామశాఖ అధ్యక్షులురావులస్వామి,మాజీ వార్డ్ మెంబర్లు సామకూర యాదయ్య,బత్తుల లింగుస్వామి,మహేష్,ఊదరి మహేష్,ఇప్ప విష్ణు,రావుల శివ,తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి



/ దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నూతన కార్యవర్గం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా వారికి తెలంగాణ ప్రభుత్వ మంత్రి వర్గంలో స్థానం కల్పించే విధంగా వేదపండితుల వేద ఆశీర్వచనం నిర్వహించడం శ్రీ సీతారాముల ఆశీర్వాదంతో తప్పకుండ రాజగోపాల్ రెడ్డికి మంత్రి వర్గంలో స్థానం కలుగుతుందని దేవాలయ కమిటీ కోరుకుంటుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతా రామ చంద్ర స్వామి దేవాలయ అభివృద్ధిలో నావంతుగా తప్పకుండా పాటుపడతానని తెలియజేశారు.కమిటీ వారిని అభినందిస్తూ చైర్మన్ బోబ్బిళ్ళ మురళిని పూల మాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఆకుల ఇంద్రసేనారెడ్డి,సుర్వి నరసింహాగౌడ్,దేవాలయ ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం,పోలోజు శ్రీలత,శ్రీనివాస్, తూర్పాటీ నరసింహా,కాంగ్రెస్ నాయకులు పెద్దగొని రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రతో శ్రీజమ్ములమ్మను దర్శించుకున్న కర్ణాటక భక్తులు



ప్రజా గొంతుక గద్వాల టౌన్..................

కర్ణాటక రాష్ట్రం లోని బాగల్కోట్ జిల్లా ఇల్కల్ నగరం నుంచి భక్తులు మొత్తం105 మంది వీరిలో30 మంది మహిళలు, 75 మంది పురుషులు వీరు ఈ నెల 18 నుంచి బయలుదేరి దాదాపు200కి.మి. పాదయాత్ర ద్వారా జోగులాంబ గద్వాల జిల్లా. గద్వాల పట్టణ సమీపంలోని శ్రీ జమ్ములమ్మ క్షేత్రానికి శుక్రవారం నాడు చేరుకున్నట్లు కొందరు భక్తులు తెలిపారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి శ్రీ జమ్ములమ్మ దేవాలయం సిబ్బంది అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మేము మొదటి సంవత్సరంలో కొద్దిమంది పాదయాత్ర ద్వారా వస్తుండగా రాను రాను భక్తులు పెరిగి ఈసారి 105 మంది పాదయాత్రతో వచ్చామని తెలిపారు. మాకు శ్రీ జమ్ములమ్మ తల్లి అన్ని విధాల సహకరిస్తూ ఆయురారోగ్యాలు ప్రసాదిస్తున్నదని వారు నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన పద్మశాలి సంఘ సభ్యులు



ప్రజాగొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి సంఘ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం లో కలసి సంఘ సమస్యలను వివరించడం జరిగింది అందుకు జీవన్ రెడ్డి సానుకూలంగా స్పందించి సంఘం యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని సంఘ సభ్యులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు జక్కుల రవీంధర్,తాజా మాజీ సర్పంచ్ చంద్రశేఖర్,యూత్ అధ్యక్షులు జక్కుల సాగర్,బండి రాజయ్య,సతీష్,వెంకటేష్,జగదీష్,రాజు,వంశీ,రంజిత్,కట్టేకోల రాజ్ కుమార్,బండి నాగరాజు,వాసాల రాజు, మరియు మాజీ సర్పంచ్ గుర్రం మహేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గా ప్రేమ సాగర్ రావు విజయం సాధించినందుకు సమ్మక్క సారలమ్మ.కి ఎత్తు బంగారం





అమ్మవారికి మొక్కు చెల్లించుకున్న. మంచిర్యాల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు

ప్రజా గొంతుక న్యూస్.:

మంచిర్యాల గోదావరి తీరాన.సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా శుక్రవారం మంచిర్యాల శాసనసభ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు బంగారంగా పిలుచుకునే నిలువెత్తు బెల్లం ను అమ్మవార్లకు మహిళా కాంగ్రెస్ శ్రేణులు మొక్కుబడిగా సమర్పించారు. మంచిర్యాల గోదావరి తీరాన జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో మహిళా కాంగ్రెస్ నేతలు ప్రేమ్ సాగర్ రావు బరువు 75 కిలోల బంగారం ( బెల్లం)ను తూకం వేసి అమ్మవార్లకు సమర్పించారు. ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో పాటు ఆయన ఆరోగ్యాంగ ఉండాలని నియోజకవర్గం ప్రజలకు నిత్యం సేవలు అందిస్తూ అభివృద్ధి దశలో ముందుకు వెళ్లాలని మహిళా నేతలు అమ్మవార్లను మొక్కుకున్నారు. ప్రేమ్ సాగర్ రావు, సురేఖ ల పేరిట అమ్మవార్లు కొలువుతీరిన గద్దెల వద్ద పూజలు చేశారు. ఈకార్యక్రమం మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు హేమలత ఆధ్వర్యంలో జరగగా ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, జిల్లా అధికారప్రతినిది సిరిపురం రాజేశం, మాజీ ఛైర్పర్సన్ వసుందర, సింగల్ విండో డైరెక్టర్ తూమల వెంకటేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, బీసీ అధ్యక్షులు ఒడ్డె రాజమౌళి, జిల్లా నాయకులు, అర్కాల హేమలత, సింగతి మురళి, జితేందర్ రావు, బొడ్డు శంకర్, వంగపల్లి రవీందర్, మాజీ కౌన్సిలర్ మీనం లక్ష్మి ఆగయ్య, అంకం మనోజ్, నాయకులు, నాగేశ్వర్ , సుధమల్ల అశోక్ తేజ, పట్టణ యువజన అధ్యక్షులు షేర్ పవన్, గట్టు స్వామి, ఆవుల సాయి, రమేష్ నాయక్, బద్రి ప్రకాష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ ఆస్పత్రులను సీజ్ చేసిన జిల్లావైద్య శాఖ అధికారులు






ప్రజా గొంతు కా న్యూస్/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

గురువారంమత్తుఇంజక్షన్ లకు ప్రజలను బానిస చేస్తున్న "ఆర్ఎంపీలు" అని ఓ దినపత్రిక, ఓ మీడియాలో వార్తకథనం రావడంతోజిల్లాఅధికారులు కేటి దొడ్డి,గట్టు మండలలో ఆకస్మిక దాడులు నిర్వహించి పలు ఆర్ఎంపీ క్లినిక్ లు సీజ్ చేయడం జరిగింది.

జోగులాంబగద్వాలజిల్లా జిల్లాకలెక్టర్,ఆదేశాలమేరకు జిల్లా వైద్యాధికారి

డాక్టర్.శశికళ,జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప మరియు పోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజు మరియు జిల్లా వైద్య సిబ్బంది మొత్తం (10) మంది ఆర్ఎంపీ ప్రథమ చికిత్స కేంద్రాలు అయిన కేటిదొడ్డి,నందిన్నికుచ్చినెర్ల,గొర్లఖాన్,దొడ్డితదితర

గ్రామాల్లోఆకస్మికతనిఖీలుచేయగా,ఆయాచికిత్స కేంద్రాలలో సొంత వైద్యంమరియుప్రభుత్వం నిషేధించిన మత్తు మందులు వాడుతూ, పేషంట్లనుమత్తుమందులకు అలవాటు చేస్తు, సెలైన్ బాటిల్స్ఎక్కిస్తూ. కనబడటం జరిగిందనీ మీడియాకుతెలిపారు.

మరియు మెడికల్ షాపులను కూడా వారే నడుపుతున్నట్టుతనఖీలో బయట పడిందన్ని వారు తెలిపారు. అట్టి ప్రథమచికిత్సకేంద్రాలను అనగా కేటిదొడ్డి,నందిన్ని గ్రామాలతోసీజ్,చేయడం జరిగింది. ఇంకోఆర్ఎంపీ దగ్గరఉన్ననిషేధితమందులు తీసుకొని రావడం జరిగినదనీవారుచెప్పారు.

ఈసందర్భంగావైద్యాధికారిమాట్లాడుతూ,ఆర్ఎంపీ లు కేవలం ప్రథమ చికిత్సమాత్రమేచెయ్యాలి, ఇంజెక్షన్ మరియు సెలెన్లువాడరాదని,వాడితే నేరంగా పరగణించి తగు చర్యలు తీసుకొన బడుననివారుతెలిపారు.

**సీజీచేసిన వారివివరాలు**

శ్రీకాంత్,రఘు (కేటి దొడ్డి గ్రామము)కంసాలి కృష్ణ, (నందిన్నె) ఇతని దగ్గర మందులను సీజ్ చేసి తీసుకొనిరావడంజరిగినది.మిగితావారిసమాచారం తెలుసుకొని షాపులన్ సీజ్ చేసుకొని పావడం జరిగిందని అధికారులు తెలిపారు.

ఈకార్యక్రమంలోడిప్యూటిడి.యం.హెచ్ఓ.డాక్టర్ సిద్దప్ప పార్టీ మరియు పోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. రాజు,ఓడిఎమ్.రామాంజినేయులుజిల్లా పోగ్రాం కో ఆర్డినేటర్ శ్యామ్ సుందర్,మక్మూద్,సూపర్ వైజర్ నర్సింహులు, హర్యానాయక్ హెల్త్ అసిస్టెంట్ నర్సయ్యలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



## /అరబిందో జూనియర్ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అరబిందో జూనియర్ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ అన్నారు. శుక్రవారం రోజున జూనియర్ కళాశాల వీడ్కోలు పార్టీ స్తానిక జయశ్రీ ఫంక్షన్ హాల్లో కళాశాల ప్రిన్సిపాల్ చిలివేరు దుర్గయ్య, అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలుఅలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వల్లమల్ల రాజశేఖర్,నలంద డిగ్రీ ప్రిన్సిపల్ పోలు విష్ణుకుమార్ డైరెక్టర్స్ శ్రీనివాస్,మల్లేశ్,కట్టెల లింగుస్వామి,అధ్యాపకులు అంజయ్య,రాములు,లింగయ్య,చంద్రశేఖర్,మహేష్,నాగలక్ష్మి,ప్రియ రాంక, మాధురి, కళ్యాణి, శ్రీదేవి,సౌభాగ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచిర్యాల పట్టణ మాతా శిశు హాస్పిటల్ ఐబి కి మార్చుటకు.మున్సిపల్ ఏకగ్రీవ తీర్మానం





ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల పట్టణంలో శుక్రవారం మున్సిపల్ సమావేశం లో మాత శిశు హాస్పిటల్ గోదావరి నది ఒడ్డున నిర్మించిన హాస్పటల్ ని ఐబికి మార్చాలని ఏకగ్రీవంగా తీర్మానించినారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు హయాంలో గోదావరి ఒడ్డున మాతా శిశు ఆసుపత్రి పద్దెనిమిది కోట్లతో నిర్మించినారు గోదావరి నది బ్యాక్ వాటర్ వర్షాకాలం వచ్చిందంటే హాస్పటల్లోకి నీళ్లు రావడం సహజము అయ్యింది గర్భిణీ స్త్రీలు. ఎన్నో.ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదే విషయంపై ప్రజలు వ్యతిరేకించారు.ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కూడా పదే పదే వ్యతిరేకించడం జరిగింది. కానీ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే...ప్రతిపక్షాలు, ప్రజలు చెప్పింది పట్టించుకోకుండా తమ మొండి వైఖరితో తమ సొంత లాభాల కొరకు నిర్మాణాలు చేపట్టడం జరిగింది.దానివలన మాతా శిశు ఆసుపత్రి ప్రతి వర్షాకాలం నీట మునగడం దాని వలన రోగుల ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంలో , గోదావరి ఒడ్డున ఉన్న మాతా శిశు ఆసుపత్రిని ఐ బి లో నిర్మాణం చేస్తున్న మార్కెట్ ను తొలగించి అదే ప్రాంతంలో మాతాశిషు ఆసుపత్రిని నిర్మిస్తాం అని వాగ్దానం చేసినారు మున్సిపల్ కౌన్సిల్ మీటింగులో దీనికి ఆమోద ముద్ర వేసినారు

# భట్టికి కృతజతలు తెలిపిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర నియోజకవర్గ కేంద్రంలో అడిషనల్ జె యఫ్ సి యం కోర్టు, పిడిఎం కోర్టు భవన నిర్మాణాలకు రూ.24 కోట్లు నిధులు మంజూరు చేయించిన గౌరవ డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ని రాష్ట్ర సచివాలయంలో మధిర బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కోర్టు బిల్డింగ్ కమిటి చైర్మెన్ కట్ట పూర్ణచందర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొజెడ్ల పుల్లారావు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వాసిరెడ్డి వెంకటేశ్వర్‌రావు, సీనియర్ న్యాయవాది నెల్లూర్ రవిలు గౌరవ డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ని కలిసి ఈ సందర్భంగా శాలువ కప్పి, పూల మాలతో సత్కరించారు. మధిర కోర్టు భవన నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రస్తుతం ఉన్న మల్టీ గ్రేయిన్ మార్కెట్‌లో తాత్కలికంగా కోర్టును నడుపుకోవడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అనుమతులు ఇప్పించాలని కోరారు. అదే విధంగా ప్రస్తుతం కోర్టు ప్రాంగణంలో ఉన్న సబ్ జైలును మరో చోటకు తరలించడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ సరితమ్మ.



ప్రజా గొంతుక గద్వాల టౌన్...............

రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని శుక్రవారం కల్వకుర్తి పట్టణం ఫంక్షన్ హాల్లో ముఖ్య నాయకులు,కార్యకర్తలతో భారీ సమావేశం ఏర్పాటుచేసి, ఎన్నికల్లో ఎలా ముందుకు పోవాలని నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ

రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో మనమందరం కలిసికట్టుగా పనిచేసి మన పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఘన విజయాన్ని సాధించాలని జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ కోరారు.ఎలక్షన్లో ప్రజల దగ్గరికి ఒక్కొక్క కార్యకర్త పోయి మన పార్టీ సంక్షేమ పథకాల గురించి వారికి తెలియజేయాలి అని అన్నారు.ఒక్కొక్క కార్యకర్తను ఒక 50 మందిని ఆకర్షించడానికి మన పథకాల గురించి సభలో వివరించడం జరిగింది.ఇలా చేస్తే వచ్చే పార్లమెంట్ ఎలక్షన్ లో ఎక్కువగా పార్లమెంటు సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని అన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన మహా పడిపూజ



అధిక సంఖ్యలో పాల్గొన్న శివ స్వాములు

కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగడి బజారులో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ మహోత్సవము శివానంద గురుస్వామి ఆధ్వర్యంలో నీరటి కర్ణయ్య స్వామి ఇంటిదగ్గర ఘనంగా నిర్వహించినారు.ఈ మహా పడిపూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గిరిగంటి కేశవులు, మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ ముదిరాజ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు కమ్మరి మోనాచారి,సురేందర్ గౌడ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోయినీ భీమయ్య,కాటన్ పల్లి ప్రవీణ్,వార్ల నర్సింలు,శివ గురుస్వాములు ఏదుల సంతోష్ గౌడ్ స్వామి,కృష్ణయ్య స్వామి, వెంకట్ రాములు స్వామి,బైరం నరేష్ స్వామి,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుల్కచర్ల నూతన ఎస్ఐ.అన్వేష్ రెడ్డికి ఘనంగా సన్మానం



ప్రజా గొంతుక రిపోర్టర్ ఘంటసాల పెంటయ్య

**కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ :**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన అన్వేష్ రెడ్డిని మండల పాత్రికేయులు ప్రజా గొంతుక రిపోర్టర్ ఘంటసాల పెంటయ్య,నమస్తే రిపోర్టర్ ముజాహిద్ పూర్ కృష్ణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి,ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ.అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో శాంతి భద్రతల విషయంలో పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరిగి కన్సెన్సీ ఎబి. న్యూస్ రిపోర్టర్ మోత్కూర్ కృష్ణ, బిఎన్9 న్యూస్ రిపోర్టర్ నల్లమాల మొగులయ్య,చంద్ర రిపోర్టర్ దోరెపల్లి శ్రీనివాస్,మనసాక్షి రిపోర్టర్ అంతారం హన్మంత్ ఉన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ మాత విగ్రహ పూజ ప్రతిష్ఠకార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా అలంపురంనియోజకవర్గం వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణంలో శుక్రవారం శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ మాతా విగ్రహ పూజా ప్రతిష్టకార్యక్రమం ప్రజలు,భక్తులుభక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా భక్తుశ్రద్ధలతో కన్నుల పండుగలాప్రతిష్టించారు.చూపరులనుతిలకించేందుకు ఈ సందర్భంగా నగరంలోని ప్రధాన పురవీధులలో మాత విగ్రహాలను భాజా, భజంత్రీలతో ఘనంగా ఊరేగింపు చేశారు. విగ్రహ ప్రతిష్టకార్యక్రమం సందర్భంగా శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండిభోజనకార్యక్రమం ఏర్పాటుచేసినట్లుఆలయనిర్వాహకులుతెలియజేశారు.

ఈవిగ్రహప్రతిష్టకార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పెద్ద కురువ సోమన్న పెద్దయ్య పెద్ద మాదన్న నంబి హనుమంతు నాయకి బలరాముడు పూజారి హనుమంతు అడివెప్ప ఈదన్న కృష్ణ నాగరాజు మల్లికార్జున్ రామాంజనేయులు గూడూరు జగన్ నాగులు టైలర్ వెంకటేష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలి





జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి రవిబాబు చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షల నిర్వహణపై నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఅధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు వెంటనే ఆయా పరీక్షా కంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్, మంచినీరు, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలును పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటె తెలిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాలవద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

జిల్లాలో ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 36578 మంది పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకోసం 70 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సి.సి.కేమేరా నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్, దుర్వినియోగా లకు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. అధికారులకు ఇచ్చిన బుక్ లెట్ లోని మార్గదర్శకాలను ఖచితంగా పాటిస్తూ విద్యార్థులకు నిర్ధారిత సమయంలో ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలు అందించాలని, వాటిపై విద్యార్థులు హాల్ టికెట్ సరిగ్గా వేసేలా ఇన్విజిలేటర్ సంతకం చేసేలా చూడాలన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, ఉదయం 9.00 గంటల తరువాత పరీక్షా కేంద్రానికి అనుమతించారాదని స్పష్టం చేశారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెస్ పరీక్షా కేంద్రాలలో అనుమతించబడవని అన్నారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయ న్నారు. జవాబుపత్రాలను క్లోస్డ్ కంటైనెర్ లో తరలించేలా చూడాలని తపాలా శాఖకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలనీ రెవెన్యూ, పోలీస్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో హైపవర్ కమిటీ డాక్టర్ కి. శ్రీనివాసరావు, మెంబెర్స్ వెంకటేశ్వరరావు, సింహాచలం, వీరభద్రం చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖాపర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర పాఠశాల విద్యార్థిని లకు ఫుట్ బాల్ క్రీడ సామగ్రి పంపిణీ



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థిని లకు పుట్ బాల్ క్రీడ సామగ్రిని జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు డిటిడిసి నర్సింహులు అధ్వర్యంలో క్రీడ కిట్టు లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ భాస్కర్ యాదవ్, హెచ్ఎంలు ఇమ్మానేయిల్,గోపీనాథ్, పిఈటిలు హేమవతి, స్రవంతి ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ నందు పనిచేసే కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి ఐ ఎఫ్ టి యు



ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

నేలకొండపల్లి ప్రభుత్వహెల్త్ కమ్యూనిటీ కేర్ సెంటర్ సి హెచ్ సి కాంట్రాక్టు%ఉ%ఔట్ సోర్సింగ్ పద్దతిలో పనిచేస్తూన్న కార్మికులకు గత మూడు నెలలు గా పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని కార్మికులకు ఉద్యోగభద్ర పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించలని నెలకు నాలుగు సెలవులు ఇవ్వలని తదితర డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ మంగళ కు ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అనంతరం కార్మికులను ఉద్దేశించి ఐ,ఎఫ్,టి,యు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతు ఈ దేశంలో అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు తీర్పు నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ప్రభుత్వ రంగాలలో పని చేసే కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం చట్టాన్ని అమలు చేసి కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు 21000/రూపాయలు చెల్లించాలని,హాస్పిటల్ లో పని చేసే కార్మికులకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే విడదల ఉద్యోగభద్రత, నెలకు నాలుగు సెలవులు కల్పించాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయుకులు హీరోలాల్, సైదావాలి,జె,సుజాత, కమలమ్మ, పి,విరకుమారి, బి,కౌసల్య,పగిడికత్తుల శ్రీలత, సాయి,తదితరులు పాల్గొన్నారు....

## సమ్మక్క సారలమ్మకు మొక్కులు చెల్లించుకున్న మాజీ సర్పంచ్



ప్రజా గొంతుక న్యూస్/బచ్చన్నపేట/ రాజాపేట:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశపూర్ మాజీ సర్పంచ్ గిద్దల రమేష్ దంపతులు కుటుంబ సమేతంగా రాజపేట మండలం కుర్రారం బూరుగుపల్లి మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించారు.అనంతరం వారు ప్రజలందరినీ సల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు.తెలంగాణలో కుంభమేళగా మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను ప్రజలు దర్శించుకుంటారని,ఆ అమ్మవారిని మినీ మేడారమైన బూరుగుపల్లి నుండి దర్శించుకోవడం జరిగిందని ఆ తల్లి దయ అందరిపై ఉండాలని కోరుకుంటున్నా అని తెలియజేశారు.

## పోక్సో కేసు నమోదు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 23 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి



మండలంలోని అరూరు లో కిడ్నాప్ ఫోక్సో చట్టం కింద. కేసు నమోదు చేసినట్లు వలిగొండ ఎస్సై బి మహేందర్ శుక్రవారం తెలిపారు . అరూర్ గ్రామము.లో బండారి రాజు. తండ్రి యాదగిరి వయసు 33 ఇతను గ్రామంలో కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాడు ఇతని స్వగ్రామం జనగామ మండల్ ఎర్ర గొల్లపాడు గ్రామం జనగామ జిల్లా ఇతనిపై కిడ్నాప్ మరియు ఫోక్సో చట్టం కింద. కేసు నమోదు చేసి రిమాండ్.కు తరలించామని ఎస్సై తెలిపారు

## ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని అందజేసిన మారుతి కిరణ్ బూనేటి



ప్రజాగొంతుక,చౌడాపూర్ :

పరిగి నియోజకవర్గం చౌడాపూర్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో ఇచ్చిన మాట ప్రకారం బిజెపి పరిగి నియోజక వర్గ ఇన్చార్జి,రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి తన సొంత నిధులతో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నిరాశ పరిచినా ఇచ్చిన మాట ప్రకారం తమ గ్రామానికి శివాజీ విగ్రహాన్ని తన సొంత నిధులతో ఇప్పించిన మారుతి కిరణ్ లాంటి నాయకులను ఎక్కడా కూడా చూడలేదని, ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తరువాత ఒక మాట మాట్లాడే వ్యక్తి కాడనీ అన్నారు. మారుతి కిరణ్ నిర్ణయం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కేశవులు, చౌడాపూర్ మండల అధ్యక్షులు బందయ్య, పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, దోమ మండల అధ్యక్షులు శేరి రాంరెడ్డి, వీరాపూర్ బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చిన్న ధర్మారం గ్రామాన్ని సందర్శించిన సింగరేణి అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ :





మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం చిన్న ధర్మారం గ్రామంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలతో శుక్రవారం సింగరేణి అధికారులు ఏజెంట్ పర్సనల్ డిపార్ట్మెంట్ కాసిపేట గని మేనేజర్ సివిల్ డిపార్ట్మెంట్ చిన్న ధర్మారం గ్రామ పంచాయతీని సందర్శించి వాటర్ సమస్య, సీసీ రోడ్లు, డ్రైనేజీ కి సంబందించిన సమస్యలను కాసిపేట ఎమ్మార్వో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ అధికారులకు సర్వే డిపార్ట్మెంట్ కు వారు వివరించినారు సింగరేణి అధికారులు మాట్లాడుతూ సమస్యలను సింగరేణి జనరల్ మేనేజర్ సిఫారస్ చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మూర్తాజా మైదం రమేష్ గోలేటి స్వామి పారు శ్రావణ్ సురేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 25న సీఓఈ రెండో దశ ప్రవేశ పరీక్ష

సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ వేణుగోపాల్



**ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)**

పరిగి నియోజకవర్గ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ సీఓఈ ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాలకు ఈనెల 25న రెండో దశ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పరిగి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలిపారు. కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు ఇప్పటికే ఓ విడత పరీక్ష నిర్వహించగా, ఇందులో మెరిట్ సాధించిన విద్యార్థులకు రెండో దశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. రీజియన్ లో 3 కళాశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఆదివారం ఉదయం 10నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు .

## ఆపదలో అండగ నిలిచిన దేవాలయ ఛైర్మన్ కొంతం భాస్కర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం ధర్మోజీ గూడెం గ్రామానికి చెందిన ఊదరి సంజీవ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతున్నాడు. విషయం తెలుసుకున్న శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటి ఛైర్మన్ కొంతం భాస్కర్ రెడ్డి శుక్ర వారం సంజీవను పరామర్శించారు.సంజీవతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.సంజీవ తల్లి దండ్రులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీహరి, రాచకొండ బార్గవ్, కొంతం బుచ్చిరెడ్డి, ఐతరాజు లింగస్వామి,జువ్వి నరసింహా, ఊదరిశంకర్, గునుగంటి వెంకటేశ్, ఊదరి శ్రీనివాస్, సురుకంటి సునీల్, ఊదరిరవి,డాకోజి సతీష్, జంగంసందీప్,ఐతరాజుశివ తదితరులు పాల్గొన్నారు.

## తడ్కల్ మండల కేంద్రంలో విట్టలేశ్వర మందిరంలో సప్తహ కార్యక్రమం




ప్రజా గొంతుక న్యూస్:

నారాయణఖేడ్ నియోజకవర్గం

తడ్కల్ మండల కేంద్రంలోని విట్టలేశ్వర మందిరం లో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న సప్త కార్యక్రమం గాత పూజ

నిర్వహించడం జరిగిందిభక్తి భజనలతో నిర్వహించడం జరుగుతుంది ఈరోజు తడ్కల్ గ్రామస్తులు విట్టలేశ్వర మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది భక్తులు తడ్కల్ మండల చుట్టూ ప్రక్కల గ్రామాల వాళ్ళు భారీ సంఖ్యలో తరలివచ్చారు ఈ కార్యక్రమం తడ్కల్ గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి గ్రామ మహిళలు గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పత్రిక సంస్థ ఐడీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు జర్నలిస్టు లే

- కొంత మంది స్వార్థ పర జర్నలిస్టు లు చేస్తున్న తప్పు డు ప్రచారాన్ని తిప్పికొట్టండి,
- ఐడీ,అక్రిడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టు లు ఐక్యంగా నిలవాలి
- అక్రిడిటేషన్ అనేది రాయితీ కార్డు మాత్రమే. జర్నలిస్టులని గుర్తించే పట్టా కానే కాదు..
- నిజాలు రాసేవారంతా జర్నలిస్టులే,
- వనపర్తి లోని సీనియర్ జర్నలిస్ట్ స్వామి మాట్లాడుతూ

**ప్రజా గొంతుక దినపత్రిక వనపర్తి జిల్లా...**

చిన్న, పెద్ద అనేది సిండికేట్ల మోసకారి నాయకుల ఎత్తుగడ,జర్నలిస్టు ఔనో..! కాదో తేల్చాల్సింది పత్రిక ఎడిటర్లు మాత్రమేవనపర్తి జిల్లా లో జర్నలిస్టు సంఘాల నాయకులు మూతా కోరులుగా మారారు. సంఘాల పేరిట, గతంలో అధికారంలో ఉన్న నాయకుల పేరిట అబొద్దాలు చెప్పి ఇష్టారాజ్యం గా దోపిడికి పాల్పడిన కొంతమంది నాయకుల అవినీతి చరిత్ర బయట పడ్డది, అంతే కాకుండా ఇటీవల వల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు జర్నలిస్టు ల ప్లాట్ల పంపిణీ విషయంలో పూర్తిగా అవకతవకలు పాల్పడ్డా కొంత మంది దొంగ జర్నలిస్టు లు ప్రెస్ క్లబ్ పేరిట మరో సారి మోసం చేయడానికి మూడు జర్నలిస్టు యూనియన్ నాయకులు ఒక్కటై అక్రిడిటేషన్ ప్రమాణికంగా తీసుకుని ప్రెస్ క్లబ్ వేసే పనిలో పడ్డారు. ఎవరెవరు జర్నలిస్టు ల మోసం చేశారో వారి పత్రిక యజమాన్యానికి పిర్యాధు చేద్దాం,ఎవ్వరు భయపడవద్దు. నేను మరో సారి గుర్తు చేస్తున్న ఐడీ ఉన్న ప్రతి ఒక్కరు జర్నలిస్టు లే,ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండటంలో తనకు వేరే వ్యవస్థ సాటిరాదని పలుమార్లు నిరూపించింది. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియా బాధ్యతలు అనేక రకాలుగా రానురాను విస్తరించాయి,ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమం నుంచి పాత్రికేయ వృత్తి అనేక రంగాలుగా విస్తరించింది, ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమంలో జర్నలిస్టులకు ఉపయుక్తంగా ఉంటుందని వారి సౌకర్యార్థం ప్రజా రవాణాలో ఉచిత ప్రయాణ సౌకర్యంతోపాటు, మరి కొన్ని రకాల రాయితీలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అక్రిడిటేషన్‌లు ప్రవేశపెట్టింది రానురాను పాత్రికేయ వృత్తిలోకి ప్రవేశించేవారి సంఖ్య ప్రతి యేడు పెరుగుతూపోతోంది,ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్ల జారీకి అనేక మార్గదర్శకాలు జారీ అయ్యాయి,అదేవిధంగా జర్నలిస్టు సంఘాల కృషితోనో లేక ఓటు బ్యాంకు రాజకీయాలతోనే రానురాను మేం అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించడంతో అక్రిడిటేషన్లకు బాగా గిరాకీ పెరిగింది,కేవలం బస్‌పాస్‌గా ఉన్న అక్రిడిటేషన్‌ని ఈ పాలకులే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తామని ప్రకటించడంతో అక్రిడిటేషన్ యూనివర్సిటి పట్టా" కన్నా ఎక్కువగా మారింది,అంటే అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టు లేదంటే నకిలీ అనే ప్రచారాన్ని ముమ్మరం చేయడం వెనక కుట్ర ఉంది,తమ మాట వినేవారిని, విననివారిని కూడా తమ దారికి తెచ్చుకోవడానికి అక్రిడిటేషన్ అనేది 'ఓ కంచెలా' పనిచేస్తోంది,గొర్రెల మందని ఓ కంచెలో తోలినట్లుగా ఈ అక్రిడిటేషన్ అనే కంచెతో జర్నలిస్టులందరినీ తమ గుప్పిట్లో పెట్టుకోవాలని కొందరు జర్నలిస్టు యూనియన్ల ముసుగులో ఉన్న తాబేదార్లు ఇన్నాళ్లూ చేస్తూ వచ్చారు, అయితే రానురాను డిజిటల్ మీడియా ప్రాధాన్యత పెరిగి ప్రజల్లో మంచి ఆదరణ ఉండటంతో జర్నలిజంలో పోటీ ఏర్పడిరది,ఎక్కడ తమకు ఆదరణ దక్కకుండా పోతుందనో లేక తమ మాట వినకుండా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారో కారణంతో కొందరు మోస కారు యూనియన్ ల నాయకులు సిండికేట్ జర్నలిస్టులగా ఏర్పడి మోసం చేసే ప్రయత్నం లో పడ్డారు,వారి మనుగడ పత్రిక రంగంలో చరమంకానికి చేరుకుంది,ఇప్పుడు కొన ప్రాణంతో కొట్టుమిట్టాడుతూ ప్రెస్ క్లబ్ ను ముందు కు తెచ్చారు అయితే, ఇలాంటి కొందరు శాడో జర్నలిస్టులు చేసే పనుల వలన మొత్తం పాత్రికేయ వృత్తి కి తీరని కలంకం. అగౌరం కూడా అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టని, అక్రిడిటేషన్ లేకుంటే చర్యలు తీసుకుంటామని కొందరు అధికారులు చెప్పడం విచిత్ర పరిణామమే కాదు పూర్తిగా ఖండిరచాల్సిన వ్యవహారమే, ఓ పత్రికకు లేదా మీడియాకు ఎవరు రిపోర్టర్లుగా ఉండాలనేది నిర్ణయించేది ఆ పత్రిక ఎడిటర్ లేక యాజమాన్యమే,అంతే తప్ప మరే వ్యక్తో, వ్యవస్థో, అధికారికో జర్నలిస్టులను గుర్తించే హక్కు లేదు,ఎవరు జర్నలిస్టు? ఎవరు నకిలీ? అనే ప్రశ్న వేయాల్సి వస్తే ప్రజాపక్షాన నిజాలు రాసేవారంతా పాత్రికేయులే,సామాజిక స్పృహ ఉండి ప్రజాసమస్యల మీద స్పందించి కలం పట్టి ఉన్నది ఉన్నట్లుగా సమాజానికి చూపేవారంతా ముమ్మాటికీ నిఖార్సయిన పాత్రికేయులే, ఇలాంటివారికి అక్రిడిటేషన్‌తో సంబంధం లేదు,ప్రభుత్వం ఇచ్చే రాయితీలు తీసుకుంటే ఎక్కడ తమ రాతల్లో పక్షపాతానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో అక్రిడిటేషన్‌కి దరఖాస్తు చేయని ఎందరో గొప్ప పాత్రికేయులు నేటికీ ఉన్నారు. దశాబ్దాలపాటు కలాన్ని నమ్ముకున్ని ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పనిచేస్తూ వస్తున్నారు. నాడు కొంత మంది సీనియర్ పాత్రికేయులకు నేటికీ అక్రిడిటేషన్లు లేవు,అంటే వీరందరికి అక్రిడిటేషన్లు లేవు కావున వీరంతా జర్నలిస్టులు కాదని, వారంతా నకిలీ విలేకర్లని కొందరు చెప్పడం నిజంగా సిగ్గు చేటు,ఇలాంటి ప్రచారం చేస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంత్కైనా ఉన్నది. జర్నలిస్టు కావడానికి చదువుతోపాటు ఎలాంటి సర్టిఫికెట్లు అవసరం లేదు. కేవలం నిజాయితీ, నిబద్ధత, సామాజిక స్పృహ ఉన్నవారంతా కలం యోధులే. వేదికలు చిన్నవా..! పెద్దవా.!? అనే తేడానే లేదు. వృత్తి ధర్మంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీనే అక్రిడిటేషన్. అక్రిడిటేషన్‌కు ఇంతకు మించి విలువ లేదు. అంతకన్నా చెల్లుబాటు లేదు. అయితే, కొందరు అక్రిడిటేషన్ అంటే జర్నలిజం పట్టాగా పేర్కొంటూ రాజ్యాంగ స్ఫూర్తిని, పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారు. ఇలాంటి పోకడ ప్రజాస్వామ్యాన్నే ప్రమాదంలో పడేసే వ్యవహారంగా ఉన్నది. జర్నలిజం ముసుగులో రాజకీయాలు నెరిపే వ్యవహారంతో నిజంగా నిఖార్సయిన జర్నలిజానికి ఇబ్బందికర పరిస్థితులే ఏర్పడ్డాయి,అందు కోసం నిజాలు తెలుసుకుని ఎవరు స్వార్థ ప్రయోజనాలకు ఈ కుట్ర చేస్తున్నారో గుర్తేరుగాలి అని పేర్కొన్నారు



# జనగామ జిల్లా నూతన కలెక్టర్ గా షేక్ రిజ్వాన్ బాషా

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణలో పలువురు ఐఏఎస్ ల బదిలీలు జరిగాయి.సిద్ధిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బదిలీ తో పాటు నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా ప్రశాంత్ జీవన్ పాటిల్ జనగామ జిల్లా కలెక్టర్ గా షేక్ రిజ్వాన్ బాషా,సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మనుచౌదరి,జీఏడీకి రిపోర్ట్ చేయాలని జనగామ కలెక్టర్ శివలింగయ్యకు ఆదేశాలు అందాయి.దేవాదాయశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీగా శైలజా రామయ్యర్ నియమితుయ్యారు.

జనగామ జిల్లా నూతన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వ్యక్తిగత వివరాలు:

విద్యార్హతలు: బీటెక్

2017లో ఐఏఎస్ కు ఎంపికయ్యారు.జాతీయస్థాయి సీనియారిటీలో 4వ ర్యాంకు సాధించారు.

పుట్టిన తేదీ 36: 2-8-1989

స్వస్థలం:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఒంగోలు పట్టణం

భార్య పేరు: డాక్టర్ అఫ్రీన్ భాషా

తల్లీ: షహరీ, గృహిణి

తండ్రి: మజీద్ షేక్, పోలీసు శాఖలో సీనియర్ క్లర్క్ పని చేశారు



పనిచేసిన వివరాలు:

సిరిసిల్లలో శిక్షణ కలెక్టర్ గా మూడు నెలల పాటు,భూపాలపల్లి అదనపు కలెక్టర్ గా రెండేళ్లు,ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు),జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ గా 9 నెలలు పనిచేశారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి, పర్యటన..



**ఖమ్మం ఫిబ్రవరి 23**పాలేరు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో జరిగే పలు వివాహాది శుభకార్యక్రమాలు, దైవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ అధిక సంఖ్యలో హాజరై ప్రసాద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ప్రభుత్వ ఆస్తుల జాబితాను సమర్పించండి




-ప్రారంభోత్సవాలన్ని వారంలోగా పూర్తి చేయండి
- మెట్రో కొత్త మార్గాలకు త్వరలో శంకుస్థాపన
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జీహెచ్ఎంసీపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

- హైదరాబాద్

హైదరాబాద్‌లో విలువైన ప్రభుత్వ ఆస్తుల జాబితాను సమర్పించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. నగరంలో ఏవైనా ప్రారంభోత్సవాలు ఉంటే వాటిని వారం రోజుల్లో నిర్వహించుకోవాలని సూచించారు. మెట్రో కొత్త మార్గాలకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్టు ఆయన వెల్లడించారు. హైదరాబాద్ వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తదితర అంశాలపై శుక్రవారం రాత్రి హెచ్ఎండీఏ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం పాల్గొని పలు ఆదేశాలను జారీ చేశారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో భవనాల అనుమతులకు సంబంధించిన దస్త్రాలు స్పష్టంగా ఉండాలని సూచించారు. చాలా భవనాల అనుమతులకు సంబంధించిన ఫైళ్లు కనబడటం లేదని తెలిపారు. ఆన్‌లైన్‌లో లేకుండా ఇష్టారీతిగా పర్మిషన్లు ఇచ్చినట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో 15 రోజుల్లో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలో విజిలెన్స్ దాడులు జరుగుతాయంటూ ఆయన హెచ్చరించారు. ఇష్టానుసారంగా వ్యవహరించిన ఉద్యోగులు ఇంటికి పోతారని తెలిపారు. ఆన్‌లైన్‌లో లేకుండా ఇచ్చిన అనుమతుల జాబితాను తయారు చేయాలంటూ సూచించారు. హెచ్ఎండీఏ వెబ్‌సైట్ నుంచి చెరువుల ఆన్‌లైన్ డేటా ఎందుకు డిలీట్ అవుతుందంటూ ప్రశ్నించారు. మొత్తం 3,500 చెరువుల టేడా ఆన్‌లైన్ ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ఆక్రమణలకు గురి కాకుండా చెరువుల వద్ద సీసీ కెమెరాలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

హైదరాబాద్ నగరంలో పిల్లల కోసం ప్రత్యేక క్రీడా మైదానాలను ఏర్పాటు చేయాలంటూ సీఎం ఈ సందర్భంగా సూచించారు. కొత్తగా ఏర్పడిన 85 మున్సిపాల్టీల్లో కమిషనర్లు లేకపోవడం ఏంటని నిలదీశారు. ఈ విషయంపై ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకష్ణారావుతో రేవంత్ ఫోన్‌లో మాట్లాడారు. ఆయా మున్సిపాల్టీల్లో కమిషనర్లుగా గ్రూప్ 1 అధికారులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన్ను ఆదేశించారు. మున్సిపల్ వర్కర్లకు ప్రమాద బీమా కల్పించడంపై అధ్యయనం చేయాలన్నారు. జీహెచ్ఎంసీలో వయస్సు పైబడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఆస్తి పన్ను మదింపు కోసం డ్రోన్ కెమెరాను ఉపయోగించడంపై అధ్యయనం చేయాలని సూచించారు.

హైదరాబాద్‌లో ప్రయివేటు సెక్టార్‌లో మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఉదయమే లేచి కాలనీల్లో జోనల్ కమిషనర్లు పర్యటించాలనీ, అలా పర్యటించని వారు %ా% ఇంటికి పోవచ్చని హెచ్చరించారు. కుర్చీల్లో కూర్చునే పోస్టులు కావాలంటే ఇస్తామంటూ వారిని హెచ్చరించారు. న్యూయార్క్ టైమ్ స్క్వేర్ తరహాలో హైదరాబాద్‌లో వీడియో ప్రకటనల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వీధి దీపాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలనీ, బహుళ ఉపయోగ టవర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌కు తాగు నీటి కొరత లేకుండా చూడాలనీ, స్థానిక చెరువులను స్టోరేజీ ట్యాంకులుగా ఉపయోగించుకోవాలని సూచించారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ, రంగనాయక సాగర్‌ల నుంచి హైదరాబాద్‌కు తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ఇందు కోసం అవుటర్ రింగ్ రోడ్డు బయట ఉన్న చెరువులను క్లస్టర్లుగా విభజించాలని సూచించారు. వచ్చే 50 ఏండ్ల వరకు తాగునీటి అవసరాల కోసం ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఈ సందర్భంగా ఉన్నతాధికారులను ఆదేశించారు. సమీక్షలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులు దానకిశోర్, అమ్రాపాలి తదితరులు పాల్గొన్నారు.

### మేడారం జనసంద్రం సమ్మక, సారలమ్మ నామస్మరణతో మేడారం ఉప్పొంగింది.

# సమ్మక కో.. సారక కో అంటూ గద్దెల ప్రాం గణం మార్మోగింది. శివసత్తుల పూనకాలతో వనం ద ద్దరిల్లింది.



**మేడారం జనసంద్రం**
**కోటిన్నర దాటిన మొకులు**
**శుక్రవారం లక్షలాది మందికి దర్శనం**
**సమ్మక, సారలమ్మ నామస్మరణతో మార్మోగిన మేడారం పరిసరాలు**
**వనదేవతలను దర్శించుకొన్న సీఎం,గవర్నర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు**
**తిరుగు ప్రయాణమైన భక్తులు**

**ములుగు, ఫిబ్రవరి 23:** సమ్మక, సారలమ్మ నామస్మరణతో మేడారం ఉప్పొంగింది. సమ్మక కో.. సారక కో అంటూ గద్దెల ప్రాం గణం మార్మోగింది. శివసత్తుల పూనకాలతో వనం ద ద్దరిల్లింది. చీర, సారె, నిలువెత్తు బంగారం(బెల్లం), ఎదురోళ్లు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు.. తీరొక రూపాల్లో భక్తులు అమ్మవార్లకు మనసారా మొకు లు చెల్లించుకొన్నారు. శుక్రవారం ఒకరోజే సుమారు 60 లక్షల మంది మొకులు చెల్లించుకోగా ఇప్పటివరకు ఈ సంఖ్య కోటిన్నర చేరినట్టు అధికారులు అంచనా వేశారు. అమ్మల ప్రసాదం(బెల్లం) కోసం భక్తులు పోటీపడ్డారు. పసుపు, కుంకుమ కోసం పరితపించారు. పవిత్ర మాఘశుద్ధ పౌర్ణమి (సమ్మకల పున్నం) రోజున వన దేవుళ్లు.. సమ్మక, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపై కొలువుదీరడంతో దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. శుక్రవారం ఉదయం నుంచే క్యూలైన్లు, గద్దెల పరిసరాలు భక్తులతో కికిరిసిపోయాయి.

**అంచనాకు మించి భక్తజనం**

ఈ సారి జాతరకు కోటి 20 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేశారు. అయితే జాతర ముగిసేందుకు శనివారం వరకు సమయం ఉండగా.. శుక్రవారం నాటికి దర్శనం చేసుకొన్న భక్తుల సంఖ్య కోటి 50 లక్షలకు చేరింది. ముఖ్యంగా సమ్మక, సారలమ్మలిద్దరూ గద్దెలపై కొలువై ఉండటంతో శుక్రవారం దర్శనం చేసుకొనేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అధికారిక లెకల ప్రకారమే శుక్రవారం ఒకరోజే రికార్డు స్థాయిలో 60 లక్షల మంది భక్తులు తరలివచ్చారు. అంతకుముందు గురువారం వరకు ముందస్తు మొకులతో కలిసి 90 లక్షల మంది భక్తులు మొకులు చెల్లించుకొన్నారు. దానితో ఇప్పటి వరకు కోటి 50 లక్షల మంది మేడారం వచ్చి వనదేవతలను దర్శించుకున్నట్టయింది. జాతర చివరి రోజైన శనివారం కూడా ఇదే పరిస్థితి కొనసాగనున్నది. మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన గిరిజనులు సంప్రదాయ పద్ధతుల్లో డప్పుల మోతలు, బాకాలు, బూరలనాదాలతో వచ్చి అమ్మవార్లకు మొకులు చెల్లించుకొన్నారు. శనివారం దేవతల వనప్రవేశంతో మహా జాతర ముగియనున్నది. ఆ లోపే మొకులు చెల్లించుకొనేందుకు భక్తులు తరలివస్తున్నారు. జాతర ఆరంభమైన బుధవారం నుంచి శుక్రవారం వరకు జంపన్న వాగులో జనప్రవాహం కొనసాగింది.

**తల్లుల దీవెనలు పొందిన గవర్నర్, సీఎం**

మేడారంలో గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క–సారలమ్మను శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకొన్నారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి అర్జున్‌ముండా, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు సైతం అమ్మవార్లను దర్శించుకొని తమ ఎత్తు బెల్లం బుట్టలను తల్లులకు సమర్పించారు.

**నేడు జనదేవతల వనప్రవేశం**

భక్తకోటిని దీవించి, ఆశీర్వదించిన సమ్మక్క శనివారం సాయంత్రం తిరిగి వనప్రవేశం చేస్తుంది. సారలమ్మ కన్నెపల్లికి వెళ్లిపోతుంది. పగిడిద్దరాజు పూనుగుండ్లకు, గోవిందరాజులు కొండాయికి అదే సమయంలో వెళ్లిపోనున్నారు. ఆదివాసీ గిరిజన సంప్రదాయాల ప్రకారం వడ్డెలు గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లులను ఎక్కడి నుంచి తోడ్కొని వస్తారో తిరిగి అక్కడికే సాగనంపుతారు. ఈ తంతును వనప్రవేశంగా పిలుచుకొనే ఆచారం కొనసాగుతూ వస్తున్నది. వనదేవతలు జనప్రవేశం చేసి రెండు రోజులు భక్తులకు దర్శనమిచ్చి తిరిగి వనప్రవేశం చేయడంతో రెండేండ్ల మహాజాతర పరిసమాప్తి అవుతుంది.

# పార్లమెంటు చట్టాలు.. సుపరిపాలనకు సోపానాలు

భారత రాజ్యాంగం దేశంలో సమాఖ్య వ్యవస్థను ఏర్పాటు చేసింది. రాజ్యాంగంలో సమాఖ్య అనే పదాన్ని ఎక్కడా ప్రయోగించకపోయినా భారతదేశం సమాఖ్య రాజ్యమే. ఎందుకంటే సమాఖ్య మౌలిక లక్షణాలన్నీ భారత సమాఖ్యలో ఉన్నాయి. సమాఖ్యలో అత్యంత ముఖ్య లక్షణం అధికార విభజన. ఆ వివరాలు తెలుసుకుందాం.

కేంద్ర, రాష్ట్ర సంబంధాలు

రాజ్యాంగంలో కేంద్ర రాష్ట్రాల మధ్య చాలా విస్తృతమైన, స్పష్టమైన అధికార విభజన జరిగింది. దీనికి సంబంధించి రాజ్యాంగంలో కేంద్ర రాష్ట్రాల మధ్య మూడు రకాల సంబంధాలను ఏర్పరిచారు. అవి

కేంద్ర రాష్ట్రాల మధ్య శాసన సంబంధాలు %--% ప్రకరణ 245 నుంచి 255

కేంద్ర రాష్ట్రాల మధ్య శాసన సంబంధాలు

భాగం 11లో ప్రకరణలు 245 నుంచి 255 వరకు కేంద్ర, రాష్ట్రాల మధ్య శాసన సంబంధాలను పొందుపరిచారు. శాసన సంబంధాలు అంటే పార్లమెంట్, రాష్ట్ర శాసన సభలు ఏయే అంశాలపై చట్టాలు చేయవచ్చో వివరించే ప్రక్రియ. వీటిని కింది విధంగా తెలుసుకోవచ్చు.

ప్రకరణ %--% 245 : కేంద్ర పార్లమెంట్, రాష్ట్ర శాసన సభల చట్టాల పరిధి %శ్రీ% పార్లమెంట్ రూపొందించే చట్టాలు దేశంలో అన్ని ప్రాంతాలకు అన్ని సంస్థలకు వర్తిస్తాయి. అంతేకాకుండా పార్లమెంట్ చేసే చట్టాలు ఇతర దేశాల్లో నివసిస్తున్న భారతీయులకు కూడా వర్తిస్తాయి.

ఈ అధికారాన్నే అంటారు. లేదా 'సీమాంతేతర చట్టాలు' అంటారు. రాష్ట్ర శాసనసభలు చేసిన చట్టాలు ఆ రాష్ట్ర భూభాగాలకు మాత్రమే వర్తిస్తాయి. వీటికి సీమాంతేతర చట్టాల పరిధి లేదు. పార్లమెంట్ చేసిన చట్టాలు కొన్ని ప్రాంతాలకు వర్తించవు. ముఖ్యంగా కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ దీవులు, దాద్రానగర్ హవేలి, డామన్, డయ్యూ ప్రాంతాలు. వీటి పరిపాలన రాష్ట్రపతి నేరుగా నియంత్రిస్తారు.

రాష్ట్రాల్లో ఉన్న కొన్ని షెడ్యూల్డ్ ప్రాంతాలకు కూడా పార్లమెంట్ చట్టాలు వర్తించవు. ఈ ప్రాంతాలకు సంబంధించి ప్రత్యేక ఆదేశాలు రాష్ట్రపతి జారీ చేస్తారు. అలాగే అసోం గవర్నర్ ఆ రాష్ట్రంలో ఉన్న అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్‌కు సంబంధించి ప్రత్యేక అధికారాలు ఉంటాయి.

ప్రకరణ 246 కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార విభజన

కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికారాలను మూడు జాబితాల్లో విభజించారు. వీటికి సంబంధించిన వివరాలను ఏడో షెడ్యూల్డ్‌లో తెలిపారు.

కేంద్ర జాబితా

ఇందులో 97 అంశాలున్నాయి. ముఖ్యాంశాలు

దేశ రక్షణ, అంతర్జాతీయ వ్యవహారాలు, బ్యాంకింగ్, కరెన్సీ, అణుశక్తి, బీమా, ప్రసారాలు, వైమానిక, నౌకా సర్వీసులను మొదలగు జాతీయ ప్రాముఖ్యత గల విషయాలు కేంద్ర జాబితాలో పొందుపరిచారు.

కేంద్ర జాబితాలోని అంశాలపై పార్లమెంట్ చట్టాలను రూపొందిస్తుంది.

రాష్ట్ర జాబితా

ఇందులో రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు 66 అంశాలున్నాయి. ప్రస్తుతం 59 అంశాలు మాత్రమే ఉన్నాయి. ఈ జాబితాలో ఎంట్రీ 11, 19, 20, 29, 36లోని అంశాలను ఉమ్మడి జాబితాలోకి మార్చడం జరిగింది.

గమనిక : 101వ రాజ్యాంగ సవరణ చట్టం 2016 వల్ల రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితాలోని అంశాల సంఖ్య 100 నుంచి 97 రాష్ట్ర జాబితాలోని అంశాల సంఖ్య 61 నుంచి 59కి తగ్గింది. అయితే ఉమ్మడి జాబితాలోని అంశాల సంఖ్యలో (52) ఎలాంటి మార్పు లేదు.

ముఖ్యాంశాలు

శాంతి భద్రతలు, పోలీసు, వ్యవసాయం, నీటిపారుదల, స్థానిక సంస్థలు, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, జైళ్లు, గ్రంథాలయాలు, మార్కెట్లు, వడ్డీ వ్యాపారం మొదలైన స్థానిక ప్రాముఖ్యత గల అంశాలను ఈ జాబితాలో పొందుపరచవచ్చు.

ఉమ్మడి జాబితా

రాజ్యాంగం ప్రారంభంలో ఈ జాబితాలో 47 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 52 అంశాలున్నాయి. ఈ జాబితాలోని ఎంట్రీ నంబర్స్ 11ఎ న్యాయపాలన, సబార్డినేట్ కోర్టుల వ్యవస్థీకరణ, 17ఎ అడవులు, 17బి వన్యప్రాణుల సంరక్షణ, 20ఎ జనాభా నియంత్రణ, కుటుంబ నియంత్రణ, 25 సాధారణ విద్య, సాంకేతిక విద్య, 33ఎ తూనికలు కొలతలు.

పై అంశాలను 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉమ్మడి జాబితాలోకి చేర్చారు. అందువల్ల ఉమ్మడి జాబితాలోని అంశాలు 47 నుంచి 52 కు పెరిగాయి. ఉమ్మడి జాబితాలోని అంశాలపై



పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు చట్టాలు చేయవచ్చు. అయితే కేంద్ర శాసనానికి రాష్ట్ర శాసనానికి మధ్య వైరుధ్యం ఏర్పడితే కేంద్ర శాసనానికే ఆధిక్యత ఉంటుంది.

అయితే ప్రకరణ 254 ప్రకారం ఉమ్మడి జాబితాలోని అంశాలపై రాష్ట్ర శాసనసభ, రాష్ట్రపతి పూర్వానుమతి తీసుకుని చట్టం చేస్తే ఇదే అంశంపై పార్లమెంట్ కూడా చట్టం చేస్తే.. పార్లమెంట్ చేసిన చట్టం, రాష్ట్ర శాసనసభ చేసిన చట్టానికి విరుద్ధమైతే, రాష్ట్ర శాసనసభ చేసిన చట్టమే చెల్లుబాటు అవుతుంది.

ప్రకరణ 248 అవశిష్ట జాబితా

అవశిష్ట జాబితాలోని అంశాలపై పార్లమెంట్ మాత్రమే చట్టం చేస్తుంది. అవశిష్ట జాబితా అంటే రాష్ట్ర జాబితాలో, ఉమ్మడి జాబితాలోనూ ప్రస్తావించబడని అంశాలు.

ప్రకరణ 249

ప్రకరణ 249 ప్రకారం జాతీయ ప్రయో జనాల దృష్ట్యా రాజ్యసభ 2/3 వంతు సభ్యుల మెజారిటీతో ఒక తీర్మానం చేస్తే ఆ తీర్మానాన్ని లోక్‌సభ కూడా ఆమోదిస్తే ఆ అంశంపై పార్లమెంట్ చట్టాలను రూపొందిస్తుంది. ఈ విధంగా పార్లమెంట్ రాష్ట్ర జాబితాలో చేసిన చట్టాలు ఒక సంవత్సరం వరకే అమలులో ఉంటాయి. అవసరం అనుకుంటే మరొక సంవత్సరం పొడిగించవచ్చు. గడువు ముగిసిన వెంటనే తాత్కాలికంగా కేంద్ర జాబితాలోకి బదలాయించబడిన అంశం రాష్ట్ర జాబితాలోకి చేరుతుంది.

ప్రకరణ 250

ప్రకరణ 250 ప్రకారం దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు (352) పార్లమెంట్ రాష్ట్ర జాబితాలోని అంశాలపై శాసనాలను రూపొందిస్తుంది. అటువంటి శాసనం అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నంత కాలం చెల్లుబాటు అవుతుంది. అయితే అత్యవసర పరిస్థితి ఎత్తేసిన ఆరు మాసాల తర్వాత ఆ చట్టాలు రద్దవుతాయి.

ప్రకరణ 251

ప్రకరణ 249, 250 ప్రకారం పార్లమెంట్ రాష్ట్ర జాబితాలో చేసిన చట్టాలను అంతకుముందు రాష్ట్రాలు తమ జాబితాలో చేసుకున్న చట్టాలకు వైరుధ్యం ఏర్పడితే పార్లమెంట్ చేసిన చట్టమే చెల్లుబాటు అవుతుంది.

ప్రకరణ 252

రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనార్థం రాష్ట్ర జాబితాలో చట్టాలు చేయమని కోరితే అలా కోరిన రాష్ట్రాలకు వర్తింపజేస్తూ రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంట్ చట్టాలు రూపొందిస్తుంది. ఉదాహరణకు ఎస్టేట్ సుంకం చట్టం %--% 1955, ప్రైజ్ కాంపిటీషన్ చట్టం %--% 1955, వన్యప్రాణి సంరక్షణ చట్టం %--% 1972, జలకాలుష్య నివారణ చట్టం %--% 1974, పట్టణ, ఆస్తుల పరిమితి చట్టం -1076, మానవ అవయవాల మార్పిడి చట్టం 1994 మొదలైన చట్టాలను పార్లమెంట్ రూపొందించి రాష్ట్రాలకు వర్తింపజేసింది.

ప్రకరణ 253

అంతర్జాతీయ ఒప్పందాల అమలు కోసం అవసరమైన శాసనాలను రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. ఈ ఒప్పందాల అమలుకు రాష్ట్రాల చట్టాలు అవరోధాలుగా ఉంటే వాటిని పార్లమెంట్ సవరించవచ్చు.

ఉదాహరణకు ఐక్యరాజ్యసమితి ప్రత్యేక అవసరాల రక్షణ చట్టం 1947, జెనీవా ఒప్పంద చట్టం 1960, హైజాకింగ్ వ్యతిరేక చట్టం 1982 మొదలైనవి పార్లమెంట్ రూపొందిస్తుంది.

ప్రకరణ 254

ఉమ్మడి జాబితాలోని వైరుధ్యాలను తొలగించడం

పార్లమెంట్ రూపొందించిన శాసనానికి, రాష్ట్ర విధాన సభలు రూపొందించిన శాసనం విరుద్ధంగా ఉంటే పార్లమెంట్ రూపొందించిన శాసనానికే ఆధిక్యత ఉంటుంది.

ప్రకరణ 255

కొన్ని చట్టాలను రూపొందించే సమయంలో రాష్ట్రపతి, గవర్నర్‌ల పుర్వానుమతి అవసరం.

పరిపాలనా సంబంధాలు

భాగం %××%, ప్రకరణలు 256 %-- 263

%కేంద్ర రాష్ట్రాల మధ్య సాధారణ పరిస్థితుల్లో, పరిపాలనా సంబంధాల గురించి విస్తృతంగా ఈ భాగంలో పొందుపరిచారు. ఈ సంబంధాలనే మున్సిపల్ సంబంధాలు అని కూడా అంటారు. దైనందిన పరిపాలన అంశాలను కూడా కేంద్ర ప్రభుత్వం నియంత్రిస్తుంది.

ప్రకరణ 256

ప్రతి రాష్ట్ర ప్రభుత్వం తన కార్యనిర్వహణాధికారాలను, పార్లమెంట్ చేసిన చట్టాలకు లోబడే వినియోగించాలి. అందుకోసం కేంద్రం రాష్ట్రాలకు కొన్ని పరిపాలనా ఆదేశాలను జారీ చేయవచ్చు.

ప్రకరణ 257

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వహణాధికారాలను నియంత్రించవచ్చు. రాష్ట్రాలు తమ అధికారాలను వినియోగించుకునే సందర్భంలో కేంద్ర ప్రభుత్వ అధికారాలను ప్రశ్నించే విధంగా ఉండకూడదు.

రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ ఆస్తులైన రైల్వేలు, టెలీ కమ్యూనికేషన్ మొదలైన ఇతర కేంద్ర ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి. వాటి పరిరక్షణకు అయ్యే ఖర్చు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తిరిగి చెల్లిస్తుంది.

ప్రకరణ 258

రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్ అంగీకారంతో షరతులతో, షరతులు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని పాలనా విధులను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించవచ్చు.

ప్రకరణ 258 ఎ

రాష్ట్ర గవర్నర్ అంగీకారంతో షరతులతో, షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వ పాలనా విధులను కేంద్ర ప్రభుత్వానికి బదలాయించవచ్చు.

ప్రకరణ 259 ని 1956లో 7వ రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించారు.

ప్రకరణ 260

భారత ప్రభుత్వం ఒక ఒప్పందం ద్వారా భారతదేశం బయట ఉన్న భూభాగాల పరిపాలనను చేపట్టవచ్చు.

ప్రకరణ 261దేశంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, సంస్థలు జారీ చేసిన ధ్రువ పత్రాలను పబ్లిక్ రికార్డులను న్యాయ తీర్పులపై సమ్మకముంచి గౌరవించాలి. ప్రకరణ 262 ప్రకారం అంతర్రాష్ట్ర నదీ జలాలు, నదీ లోయకు చెందిన జలాల వినియోగం పంపిణీ లేదా నియంత్రణకు సంబంధించిన వివాదాలను పరిష్కరించడానికి పార్లమెంట్ ప్రత్యేక ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయవచ్చు.

ప్రకరణ 263భారత రాష్ట్రపతి ఒక అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటు చేయవచ్చు. అంతర్రాష్ట్ర మండలికి ప్రధానమంత్రి హోదారీత్యా అధ్యక్షుడిగా ఉంటాడు. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల పాలకులు అందులో సభ్యులుగా ఉంటారు. అంతర్రాష్ట్ర వివాదాలకు సంబంధించిన అంశాలపై విచారణ చేసి సలహాలు ఇస్తారు.

మొదటిసారిగా 1990లో అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేశారు.